



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 12-01-2022 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 98 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనేదే మా సంకల్పం

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి : రాష్ట్రంలో 'జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లు(ఎంఐజీ)'లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జగనన్న స్మార్ట్ టౌన్‌షిలకు సంబంధించిన లేఅవుట్లు, వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ఇప్పటికే 30 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని అన్నారు. ప్రతీ పేదవాడికి సొంతిల్లు ఉండాలని ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఇప్పటికే పేదల ఇళ్ల నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు.

మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేరనుందని సీఎం జగన్ పేర్కొన్నారు. 150, 200, 240 చదరపు గజాల ప్లాట్లు ఎంచుకునే అవకాశం ఉందని తెలిపారు. తొలిదశలో ధర్మవరం, మంగళగిరి, రాయచోటి, కందుకూరు, కావలి, ఏలూరులో ప్లాట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో జగనన్న టౌన్‌షిప్‌లు ఏర్పాటు సిద్ధం కానున్నాయని సీఎం తెలిపారు. తొలి విడతలో గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని నవులూరు, అనంతపురం జిల్లా ధర్మవరం, ప్రకాశం జిల్లా కందుకూరు, వైఎస్సార్ కడప జిల్లా రాయచోటి, నెల్లూరు జిల్లాలోని కావలి, పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు వద్ద లేఅవుట్లు సిద్ధం చేశారు.

అన్ని అనుమతులు, వసతులతో డిమాండ్‌కు అనుగుణంగా 150, 200, 240 చదరపు గజాల ప్లాట్లను సిద్ధం చేశారు. రూ.18 లక్షలకంటే తక్కువ వార్షిక ఆదాయం ఉన్నవారికి మాత్రమే ఇళ్ల స్థలాల కేటాయింపు జరుగుతుందని సీఎం జగన్ తెలిపారు. https:migapdtcp.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అన్ని చోట్లా పట్టణ ప్రణాళికా విభాగం నియమాల మేరకు లేఅవుట్లు సిద్ధం చేశామని సీఎం అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు 10 శాతం ప్లాట్లు, ధరలో 20 శాతం తగ్గింపు ఉంటుందని పేర్కొన్నారు.

వెబ్‌సైట్ ద్వారా నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుందని సీఎం జగన్ తెలిపారు. అత్యంత పారదర్శకంగా ప్లాట్ల కేటాయింపు జరుగుతుందని సీఎం పేర్కొన్నారు. ప్లాట్ల ధరను నాలుగు వాయిదాల్లో చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. 60 అడుగుల బీటీ రోడ్లు, 40 అడుగుల సీసీ రోడ్లు, నాణ్యమైన మౌలిక సదుపాయాలు ఉంటాయని సీఎం చెప్పారు. వాణిజ్య సముదాయాలు, బ్యాంకులకు స్థలాల కేటాయింపు ఉంటుందని సీఎం జగన్ చెప్పారు.

**తక్కువ ధరకే అన్ని వసతులతో ప్లాట్లు..**

మొదటి విడతలో 3,894 ప్లాట్లను అన్ని వసతులతో సిద్ధం చేశారు. మార్కెట్ ధరకంటే ఈ ప్లాట్ల ధరలు తక్కువగానే నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. వీటికి మంగళవారం నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. మొత్తం ప్లాట్లు, చదరపు గజం ధర ఇలా..

**లే అవుట్ల ప్రత్యేకతలు..**

న్యాయపరమైన సమస్యలు లేని స్పష్టమైన టైటిల్ డీడ్‌తో ప్రభుత్వమే వేస్తున్న ఈ లే అవుట్లకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. పూర్తి పర్యావరణ హితంగా మొత్తం లే అవుట్‌లో 50 శాతం స్థలాన్ని మౌలిక వసతులు, సామాజిక అవసరాలకు కేటాయించారు. విశాలమైన 60 అడుగుల బీటీ రోడ్లు, 40 అడుగుల సీసీ రోడ్లు, కలర్ టైల్స్‌తో ఫుట్‌పాత్‌లు, ఎవెన్యూ ప్లాంటేషన్, తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, వరద నీటి డ్రెయిన్లు, పూర్తి విద్యుదీకరణ, వీధి దీపాలు వంటి వసతులు కల్పిస్తున్నారు. పార్కులు, ఆట స్థలాలు, సామాజిక భవనాలు, ఆరోగ్య కేంద్రం, వాణిజ్య సముదాయం, బ్యాంకుతో పాటు ఇతర సామాజిక అవసరాల మేరకు ప్రత్యేక స్థలాలు కేటాయిస్తున్నారు. లేఅవుట్ నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్, పట్టణాభివృద్ధి సంస్థల సంయుక్త నిర్వహణలో అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేసే ఏర్పాట్లు చేశారు. భవిష్యత్తులో ఆ ప్రాంతంలో ఎలాంటి వసతులు, అవసరాల కోసమైనా ప్రభుత్వంపై ఆధారపడకుండా ఉండేందుకు ఈ నిధులు వెచ్చించవచ్చు.

## సీఎం జగన్ కు విశాఖ శారదాపీఠం ఆహ్వానం



అమరావతి (విజయభాను న్యూస్) : విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వారు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసారు. ఫిబ్రవరి 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాలు జరగనున్నాయని ముఖ్యమంత్రికి తెలిపారు. వార్షిక మహోత్సవాల్లో పాల్గొని శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి అనుగ్రహం, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి ఆశీస్సులు పొందాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వారి వెంట ముఖ్యమంత్రిని కలిసిన వారిలో టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కూడా ఉన్నారు.

## హౌసింగ్ రుణాల పురోగతి వేగవంతం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : హౌసింగ్ రుణాల పురోగతి వేగవంతం చేయాలని డాక్టర్ ఎ. మల్లికార్జున బ్యాంకు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులతో ఏపిటిఐడిసిఓ హౌసింగ్ రుణాలు, మూడవ విడత జగనన్న తోడు రుణాలు గురించి సమీక్ష నిర్వహించారు. ప్రతి బ్యాంకుకు సమన్వయము సహాయము కొరకు ఒక వాలంటీర్ ను నియమించి బ్యాంకులకు ఉన్న ఇబ్బందులను తెలుసుకొని, అప్లికేషన్స్ సరిచేసి, శాంక్షన్స్ కొరకు ప్రయత్నించవలసినదిగా జీవీఎంసీ అడిషనల్ కమీషనర్ శ్రీనివాస్ ఆదేశించారు. ఈ కార్యక్రమములో పాల్గొనని ప్రైవేట్ బ్యాంకుల తీరుపై తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చారు. ఈ బ్యాంకులకు నోటీసులు ఇవ్వవలసినదిగాఎల్‌డిఎం.శ్రీనాథ్ ప్రసాద్ ను ఆదేశించారు. పదిహేను రోజులలో ఈ బ్యాంకుల పురోగతి లేనిచో, వారి వద్ద ఉన్న ప్రభుత్వ డిపాజిట్స్ అన్ని ఉపసంహరించాలని ఆదేశించారు.

## ఏపీ నైట్ కర్ఫ్యూ అమలులో మార్పు



అమరావతి: సంక్రాంతి పండుగ నేపథ్యంలో నైట్ కర్ఫ్యూ అమలులో ఏపీ ప్రభుత్వం మార్పు చేసింది. సంక్రాంతి తర్వాత నైట్ కర్ఫ్యూ అమలు కానుంది. ఈ నెల 18 నుంచి రాత్రి కర్ఫ్యూ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కర్ఫ్యూపై ఇచ్చిన ఉత్తర్వుల్లో? ప్రభుత్వం సవరణ చేసింది. పండగ సమయంలో పట్టణాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పల్లెలకు తరలివస్తుండటంతో వారికి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో కర్ఫ్యూ అమలును వాయిదా వేసినట్లు మంత్రి ఆళ్ల నాని తెలిపారు.

థర్డ్ వేవ్ వచ్చినా సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు మాస్కులు ధరించకపోతే రూ.100 జరిమానా విధిస్తామని తెలిపారు. ప్రజలందరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా కట్టడిలో ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని మంత్రి ఆళ్ల నాని కోరారు.

## పొత్తులపై స్పందించిన పవన్ కల్యాణ్




అమరావతి: జనసేన అధినేత పవన్ కల్యాణ్ పొత్తులపై స్పందించారు. ఇప్పటికే జనసేన పార్టీ భాజపాతో పొత్తులో ఉందని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎవరితో పొత్తు పెట్టుకోవాలనే విషయాన్ని పార్టీ కార్యకర్తలు తన నిర్ణయానికే వదిలేసినందుకు ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్... పొత్తుల విషయంలో తానొక్కడినే నిర్ణయం తీసుకోలేనని వెల్లడించారు. ప్రతి జనసేన కార్యకర్త ఆ

తరువాయి 2లో..

## కోవిడ్ మూడవ దశను ఎదుర్కొనేందుకు సిద్ధం కండి

### - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కోవిడ్ మూడవ దశను ఎదుర్కొనేందుకు అంతా సిద్ధంగా ఉండాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో డాక్టర్ మురళీ మోహన్, జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, ఉన్నతాదికారులతోను, జోనల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కోవిడ్ మొదటి దశ, రెండవ దశలో ఎంతో సమర్థవంతంగా ఎదుర్కోవడం జరిగిందని, కోవిడ్ మూడవ దశను ఎదుర్కొనేందుకు అంతా సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులను, కార్పోరేటర్లను, ఎన్.జి.ఓ'స్ ను, ఎన్.ఎస్.ఎస్., స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకొని వాలంటీర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, వాలంటీర్లు, ఎఎన్ఎంలుతో ప్రతీ ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే జరిపించాలని ప్రధాన వైద్యాధికారిని ఆదేశించారు. కరోనా పాజిటివ్ వచ్చిన రోగి ఇంటి పరిసరాలలో హైపోక్లోరిన్ ద్రావం పిచికారి చేయడం, వారికీ కోవిడ్ పై సూచనలు, సలహాలు ఇవ్వాలని తెలియజేశారు. అంతే కాకుండా ప్రస్తుతం ఆరు వేలు బెడ్లు సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 144 ప్రాణవాయువు ఉత్పాదక ప్లాంటులను ఇచ్చారని, రోగి ఆక్సిజన్ అందక చనిపోకూడదని తెలియజేశారు. మన విశాఖ నగరానికి మంచి పేరుందని మన నగరాన్ని సందర్శించడానికి ఎంతోమంది ఇతర ప్రాంతాల నుండి వస్తారని, షాపింగ్ మాల్స్, థియేటర్లు, రైతు బజార్లు, జన సమూహం ఉన్న చోట్లలో కోవిడ్ పై అవగాహన కల్పించే విధంగా ఐ.ఇ.సి. ద్వారా ప్రచార కార్యక్రమాలు చేయాలని, మాల్సుల లోని, దుకాణాలలోని, థియేటర్లలోని నో మాస్కు, నో ఎంట్రీ బోర్డులు పెట్టాలని, బోర్డులు పెట్టని యెడల వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని ఆదేశించారు. కామాండ్ కంట్రోల్ సెంట్రల్ ద్వారా కోవిడ్ మూడవ దశపై ప్రచార కార్యక్రమాలు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ వేసిన పలు ప్రశ్నలకు డాక్టర్ మురళీమోహన్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి సమాధానం

తరువాయి 2లో..



# 58వ వార్డును ఆదర్శ వార్డ్ గా తీర్చిదిద్దుతా



ములగాడ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 58వ వార్డ్ ములగాడ గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా 6 సానిటరీ వాహనాలను 58వ వార్డ్ కి వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య చేతులమీదుగా ప్రజల అవసరాలకు అందుబాటులో తేవడం జరిగింది. మంగళవారం పూజలు చేసి వాహనాలు ప్రారంభించారు. ముఖ్య మంత్రి గ వైస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి సహకారం తో, పశ్చిమ వైకాపా ఇంచార్జి మళ్ళా విజయ్ ప్రసాద్ ఆసిస్సులతో వార్డ్ అభిరుద్ధికి కృషి చేస్తామని వార్డ్ మోడల్ వార్డ్ గా తయారు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం నకు వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, సానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, పెద్దాడ రమణ, అప్పలస్వామి, ఎదురు రాజు, శ్రీనివాస్ రాజు, శ్రీరామ్ మూర్తి, నారాయణ రెడ్డి, చంద్ర రావు, రాంబాబు, కీర్తి, జగన్నాధం, మిస్ర, కన్నబాబు, సామ్యూల్, కోట కృష్ణ, జగన్, గేదలు రమణ, ప్రజలు పాల్గున్నారు.

# నూతన వేతనాలు చెల్లించాలి




గాజువాక (విజయభాను న్యూస్ ) : విశాఖ స్టీల్ కార్మికులకు తక్షణమే నూతన వేతనాలు చెల్లించాలని లేకుంటే సమ్మె కైనా వెనుకాడమని స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు యాజమాన్యాన్ని హెచ్చరించారు. స్టీల్ కార్మికులకు నూతన వేతనాలు తక్షణం అమలు చేయాలి అన్న ప్రధాన డిమాండ్ తో జరుగుతున్న పోరాటంలో భాగంగా స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాన పరిపాలనా భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ గడచిన నాలుగు దశాబ్దాలుగా సెయిల్ లో జరిగిన వేతనాలను విశాఖ స్టీల్ లో అమలు చేయడం సాంప్రదాయమని వారన్నారు. కానీ నేటి యాజమాన్యం ఆ సంప్రదాయాన్ని చేపట్టకుండా మొండిగా వ్యవహరిస్తోందని, కార్మికుల్లో అశాంతిని సృష్టించి సమ్మె చేయవలసిన పరిస్థితులను సృష్టిస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు న్యాయంగా పెంచాల్సిన వేతనాలను పెంచకుండా నష్టాల పేరుతో కాలయాపన చేయడం దుర్మార్గమని వారు స్పష్టం చేశారు. వేతనాల పెంపుదలను కంపెనీ ఆర్థిక పరిస్థితితో ముడి పెట్టవద్దని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా యాజమాన్యం కొత్త వేతనాలు అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు జె అయోధ్య రామ్, వై టి దాస్, గంధం వెంకట్రావు, డి ఆదినారాయణ, దొమ్మేటి అప్పారావు, కొమ్మినేని శ్రీనివాస్, వై మస్తానప్ప,విళ్ళ రామమోహన్ కుమార్, బొడ్డు పైడిరాజు, సిహెచ్ సన్యాసిరావు, డి.సురేష్ బాబు, మహాలక్ష్మి నాయుడు, డేవిడ్, కె.సత్యనారాయణ రావు, బి అప్పారావు, సంపూర్ణం, జె రామకృష్ణ తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# 300 మంది విద్యార్థులకు గీతంలో టీకాలు




సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్ ) :ఆజాదికా అమృత్ మహోత్సవ్ లో భాగంగా గీతం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కోవిడ్ కట్టడికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 18 ఏళ్ళ లోపు వయుస్సు గల విద్యార్థులకు ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని మంగళవారం తేది: 11-1-2022న నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జిమ్సర్) పిడియాట్రిక్స్ విభాగంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దాదాపు 300 మంది విద్యార్థులకు కోవిడ్ టీకాలు వేసినట్లు ఎన్ఎస్ఎస్ కో- ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ తెలిపారు. గీతంతో పాటు రుషికొండ పరిసర గ్రామాలలో 18 ఏళ్ళలోపు వారికి కోవిడ్ టీకాలు అవసరం గూర్చి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రచారం చేసారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు కోవిడ్ వ్యాప్తిని నిరోధించడానికి సామాజిక దూరం పాటించడంతో పాటు విధిగా మాస్కులు ధరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.వి.జి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల తోనే మానసిక ఉల్లాసం



శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : యువతను చైతన్య పరిచేందుకు క్రీడలు చాలా దోహదపడతాయని పోలాకి జెడ్పీటీసీ డాక్టర్ డి.కృష్ణ చైతన్య పేర్కొన్నారు. నరసన్నపేట ప్రభుత్వ పాఠశాలలో జనవరి 10వ తేదీన శ్రీకాకుళం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ను కృష్ణ చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు స్పోర్ట్స్ యొక్క ఆవశ్యకతను వివరించారు, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలలో పాల్గొని, క్రీడలపై మక్కువ చూపాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని, మెదడు చురుకుగా పనిచేస్తుందని, తద్వారా మెరుగైన విద్యను అభ్యసించడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ కు పోలాకి ఎం.పి.పి ఎం.దమయంతి, బైరాగినాయుడు, నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ కో ఆర్డనేటర్ కె.వెంకట్ ఉజ్వల్, ఎన్.వై.కె పిఇటిలు, వాలంటీర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయుష్మాన్ భారత్ ద్వారా యోగ



వి మాడుగుల విజయ భానువిలేఖరి : ఆయుష్మాన్ భారత్ లో భాగంగా ఈనెల 12వ తేదీ వరకు యోగా శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు యోగా ట్రైనర్ డాక్టర్ పి నాగ శేషు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మీద యోగా శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ఈ యోగా అనేది మన దినచర్యలో భాగంగా అలవాటు చేసుకోవడం వల్ల ఒత్తిడిని, అనారోగ్యాన్ని, బీపీ, షుగర్ నియంత్రణలో ఉంచవచ్చు అన్నారు. ఈ యోగా శిక్షణ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ నిరసన




వి మాడుగుల (విజయ భాను న్యూస్) : మాడుగుల తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మాడుగుల మండల శాఖ ఉద్యోగుల నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్సీ ఫిట్మెంట్ ను 30 శాతం పెంచాలని, హెచ్ ఆర్ ఎ, పెన్షనర్లకు పెన్షన్ పాత పద్ధతినే కొనసాగించాలని, 3 4 5 తరగతుల ను ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తూ వచ్చిన జీవో నెంబర్ 85 ను రద్దు చేయాలని, ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా సి పీ ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# కోవిడ్ మూడవ దశను ఎదుర్కునేందుకు సిద్ధం కండి

ఇస్తూ, రెండు కోవిడ్ వ్యాక్సినేషన్ డోసులు తీసుకున్న తరువాత కూడా కరోనా సోకుతుందని, కాని ప్రాణ హాని అంతగా ఉండదని, ఇంట్లో ఉన్నప్పుడు మాస్కులు ధరించడం తప్పనిసరి కాదు కానీ ఇంటికి కొత్త వ్యక్తులు, బంధువులు వచ్చినప్పుడు మాస్కులు ధరించాలని, ఎ.సి.లు వాడరాదని, 60 సంవత్సరంలు దాటిన వారు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు బూస్టర్ డోస్ తీసుకోవాలని, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా 6 అడుగుల దూరం పాటించి, మాస్కులు, శానిటైజర్‌ల ఉపయోగించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని. ఒమిక్రాన్ లక్షణాలు పెద్దగా కనిపించవని, మనకు అందిన సమాచారం ప్రకారం పెద్ద హాని కాకపోయినా దానిపై జాగ్రత్తలు తప్పనిసరని, 15 నుండి 18 సంవత్సరాల వారికి వ్యాక్సినేషన్ దాదాపు పూర్తి అయిందని, జిల్లా కలక్టర్, డిఎంఒహెచ్ ఆధ్వర్యంలో సిబ్బంది నియమించడానికి చర్యలు చేపడుతున్నారని, కోవిడ్ టెస్టులు, కిట్స్ సిద్ధంగా ఉన్నాయని, హైపోక్లోరైట్ ద్రావణం పిచికారి చేయడం తప్పనిసరని తెలియజేశారు. జోనల్ కమిషనర్ వారి వారి జోన్లలలో చేపడుతున్న చర్యలను మేయర్ వివరించారు.

ఈ సమీక్షా సమావేశంలో రెండవ రెండవ డిప్యుటీ మేయర్ కె. సతీష్, అదనపు కమిషనర్లు ఎ.వి. రమణి, వై. శ్రీనివాస రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, డాక్టర్ మురళీ మోహన్, ప్రదాన ఇంజినీరు రవి కృష్ణంరాజు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ ఇ. వాసుదేవ రెడ్డి, జె.డి.(అమ్రిత్) విజయ భారతి, తదితర హెచ్.ఒ.డి.లు అందరూ పాల్గొనగా వీడియో కాన్ఫరెన్సులో అందరు జోనల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# పొత్తులపై స్పందించిన పవన్ కల్యాణ్

లోచనలు, అభిప్రాయాలు తీసుకున్నాకే 2024 ఎన్నికల్లో ఎవరితో పొత్తు ఉండాలనేది నిర్ణయించుకుందామని తెలిపారు. అప్పటి వరకు పార్టీ శ్రేణులంతా ఒకే మాట మీద ఉండాలని సూచించారు. పార్టీ కార్యనిర్వాహక సభ్యులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన పవన్ కల్యాణ్.. క్షేత్ర స్థాయిలో జనసేన పుంజుకుంటోందని తెలిపారు.

ఈ క్రమంలో రకరకాల పార్టీలు జనసేనతో పొత్తు కోరవచ్చన్న పవన్.. మిగతా పార్టీల మైండ్ గేమ్‌లో జనసైనికులు పావులుగా మారవద్దని హితవు పలికారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ ఏడాదిలోగా సంపూర్ణంగా 175 నియోజకవర్గాల్లో బూత్ కమిటీలను పూర్తి చేసుకుందామని తెలిపారు. గతేడాది కొవిడ్ కారణంగా పార్టీ ఆవిర్భావ సభ జరుపుకోలేదని, ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించారు. ఇందుకోసం ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నామని శ్రేణులకు వివరించారు. కమిటీ దిశా నిర్దేశం మేరకు మార్చి 14న జనసేన ఆవిర్భావ సభ ఉంటుందని తెలిపారు. ఆ సభలో 2024 ఎన్నికలకు కావాల్సిన ఆలోచనలు చేయనున్నట్టు చెప్పారు. సంక్రాంతి తర్వాత మరోసారి పార్టీ శ్రేణులతో సమావేశం కానున్నట్టు పవన్ కల్యాణ్ తెలిపారు.

# సత్యవరంలో తడి - పొడి చెత్త బుట్టలు పంపిణీ



నరసన్నపేట(విజయభాను న్యూస్) : స్వచ్ఛభారత్, పరిసరాల పరిశుభ్రత లో భాగంగా నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్ ఆధ్వర్యంలో సత్యవరం గ్రామం లో జగన్ అన్న స్వచ్ఛ సంకల్ప పథకం క్రింద తడి పొడి చెత్త బుట్టలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ శంకర్,ఉప సర్పంచ్ కృష్ణబాబు, వార్డు సభ్యులు ఇప్పిలి నీలం రాజు, లక్ష్మినారాయణ,పాపారావు,బి ఎల్ శర్మ, ఎంపీటీసీ డేవిడ్,మాజీ వార్డ్ సభ్యుడు చిన్న నర్సు నాయుడు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జనవరి 23న పల్స్ పోలియో



శ్రీకాకుళం : జిల్లాలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ డా కె శ్రీనివాసులు పేర్కొన్నారు. పల్స్ పోలియో ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 23న 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. 2,33,683 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలకు 1616 పోలియో బూత్ లు,50 ట్రాన్సిట్ బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 83 మొబైల్ టీములు, 158 సూపర్వైజర్ బృందాలుగా ఏర్పడి 2,88,000 డోసులు వేయడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయినట్లు తెలిపారు. మొబైల్ టీములు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అన్ని సంచార జాతుల వారి పిల్లలకు, ఇటుక బట్టీలు నిర్వహించు వారి పిల్లలకు, నిర్మాణ స్థలాలు మరియు ఫిషరీస్ ప్రదేశాలలో మొత్తం 275 ప్రదేశాల్లో ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. శతశాతం లక్ష్యంగా విజయవంతం చేయడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ బగాది జగన్నాథ రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి కె.అప్పారావు, జిల్లా విద్యాశాఖాధికారి బి. లింగేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి వి. రవికుమార్, గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి. శాంతి శ్రీ, డాక్టర్ అనురాధ, డబ్ల్యూహెచ్వో ప్రతినిధి డాక్టర్ జ్యోత్స్న కిరణ్, రోటరీ ప్రతినిధి మంత్రి వెంకటస్వామి, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, రవాణా, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

వి మాడుగుల (విజయభాను న్యూస్) : గ్రామ సచివాలయ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాలకు సచివాలయ ఉద్యోగులు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం గ్రామ సచివాలయ ఉద్యోగుల ను రెండేళ్ల ప్రొఫెషన్ తర్వాత రెగ్యులర్ చేసి స్కేలు అమలు చేయవలసి ఉందని ఈ మేరకు ప్రభుత్వం కూడా హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీని మరొక ఆర్నెల్లు పొడిగించడాన్ని వ్యతిరేకిస్తూ విధులకు హాజరు కాకుండా ధర్నా చేస్తామని, ప్రభుత్వం తీరు మారకుంటే తమ ఆందోళన ఉధృతం చేస్తామని ఉద్యోగులు తెలిపారు.

దీనిపై ఎంపీడీవో పోలినాయుడు స్పందిస్తూ ఉద్యోగ రెగ్యులరైజేషన్ సమస్యలను జిల్లా కలెక్టర్కు, ప్రభుత్వం దృష్టికి తెలియజేస్తామని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ధర్నా చేయడం సరికాదని, విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.

## ఎంఎస్ఎంఇ రాష్ట్ర డైరక్టర్ గా

# నదియా ప్రమాణ స్వీకారం




పరవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఎమ్ ఎస్ ఎమ్ ఇ డవలెప్ మెంట్ కార్పోరేషన్ డైరక్టర్ గా శీలం నదియా ప్రమాణ స్వీకారము ఘనంగా జరిగింది. ఎంఎస్ఎఇ చైర్మన్ వంకార వీంద్రనాధ్ సారధ్యంలో శీలంనదియా డైరక్టర్ గా ప్రమాణస్వీకారం చేసారు. ప్రమాణ స్వీకారం అనం తరము విశాఖపట్నం విచ్చేసిన శీలం నదియాకు నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీతో వెళ్ళి అమెకు ప్రత్యేక స్వాగతం తెలియపరిచారు. ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డికి,ఎంపి విజయ సాయిరెడ్డికి, ఎమ్మెల్యే అదీప్ రాజ్ కు శీలం నదియా ప్రత్యేక దన్యవాదములు తెలియ పరిచారు.

## నిత్యావసర ధరల పై పైకి

# అంతా అవినీతి రాజ్యమేలుతుంది

### - మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి



సబ్బవరం (విజయభాను న్యూస్) : నిత్యావసర వస్తువుల ధరలు పైపైకి అంతా అవినీతి రాజ్యమేలుతోందని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం టిడిపి నాయకుడు మాజీ మంత్రి బండారు ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. మండల కేంద్రం నుండి టిడిపి శ్రేణులు భారీ ర్యాలీగా మండుతున్న ధరలపై ,భూకబ్జాలపై ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేసుకుంటూ తాసిల్దార్ కార్యాలయం బయట వాహనంపై సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు సత్యనారాయణమూర్తి మాట్లా డుతూ నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి అని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. ఎక్కడ చూసినా వైసిపి వారు కొండలు, చెరువులు ఆక్రమిస్తున్నారని, కొండలు పిండి చేసి తమ జేబులు నింపుకుంటున్నారని, చెరువులను ఆక్రమించుకొని సొంతం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతి లేని పరిపాలన చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చి చేస్తున్నదేమిటిని ప్రశ్నించారు. పెందుర్తి నియోజకవర్గం లో ఆరుగురు తాసిల్దార్ లు ఉన్నారు, పేరుకే తాసిల్దారు ఎమ్మెల్యే మామ చెప్పినట్లు వినవలసిన దేనని ఇది ఎక్కడ దౌర్జన్యం చేయమన్నారు సినిమా టికెట్ల ధరలు తగ్గించినట్లు సిమెంటు ఇసుక గ్యాస్ ధరలు తగ్గించవచ్చు కదా అని అన్నారు. అమ్మ ఒడి గోవిందా ,ఓబిసి చేయూత హుష్ కాకి అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్, జీవీఎంసీ కార్పొరేటర్ మొల్లి ముత్యాలు, బండారు అప్పలనాయుడు ,గండి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు, పిల్లలకు

# పోషకాహారం పంపిణీ




గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం సిహెచ్.నాగాపురం అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ యలమంచిలి రఘురామ్ సందర్శించారు. కొత్తగా జాయిన్ అయిన అంగన్వాడి టీచర్ కె.దుర్గకు బాధ్యతలు అప్పగిస్తూ సెంటర్ లో జగనన్న పోషకాహారంను గర్భిణీలు, బాలింతలకు, పిల్లలకు క్రమ పద్ధతిలో అందచేయాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో....

వైసీపీ నాయకులు గంట్ల బుచ్చిబాబు, అంగన్వాడీ వర్కర్స్, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి వారికి కూడార్రై ఉత్సవం



భీమునిపట్నం : ధనుర్మాస పూజల్లో భాగంగా మంగళ వారం భీమిలి- తగరపు వలస రోడ్ లో ఉన్న శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో విశేషముగా శ్రీవారికి కూడార్రై ఉత్సవ సందర్భముగా 108 గంగాళములతో "అక్కారడిశల్" అనే విశేష ప్రసాదం సమర్పించారు. విశేష పూజ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ లు కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, కలిగొట్ల వెంకట భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, మరియు ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, మనోజ్, వి తాతాజీ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. అలాగే స్థానిక కృష్ణా కాలనీ వెంకటగిరి క్షే త్రం సాగర తిరుమల పై గల కళ్యాణ వెంకటేశ్వర ఆలయంలో కుడార్రై ఉత్సవం ఆలయ ప్రధాన పూజారి జీ. అప్పలాచారి, ఘనంగా నిర్వహించారు. అలాగే సాయంత్రం కూచిపూడి నృత్య నిలయం భీమిలి కృష్ణ వేణి ఈశ్వర్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన అలాగే గోదా రంగనాయకునికి కళ్యాణ నృత్య నాటిక నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గాడు అప్పల నాయుడు , కమిటీ సభ్యులు జీ.సన్యాసి రావు, రేలంగి పెదబాబు, పి.ఎర్రయ్య రెడ్డి ఆది మూలం. నాగరాజు, కె ముత్యాల రావు,గాడు ఆనంద్ ,వై హరి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుస్తులు పంపిణీ



యానాం ( విజయభాను న్యూస్) : ఓల్డ్ ఏజ్ హోమ్ లో వృద్ధులకు వ్యవస్థాపక అధ్యక్షుడు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మంగళవారం ఉదయం కొత్త దుస్తుల పంపిణీ చేశారు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వృద్ధులు నూతన బట్టలు ధరించి ఆనందంగా అందరితో పాటుగా ఉండాలనే ఉద్దేశంతో అందరికీ దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఓల్డేజ్ ఓమ్ ఆర్గనైజర్ పెసల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక ఆరోగ్యానికి దోహదం



వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని వైసిపి మండలాధ్యక్షులు జల్లి బాబులు అన్నారు. మంగళవారం మండలంలోని బి.కొత్తూరు గ్రామంలో జైశ్రీరామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులను అభినందిం చారు. కరోనా జాగ్రత్తలు పాటిస్తూ పోటీలు నిర్వహించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, జైరామ యూత్ పాల్గొన్నారు.

# సంపూర్ణ పోషకాహారన్ని తీసుకోవాలి



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : పుట్టబోయే చిన్నారులు ఆరో గ్యంగా ఉండాలంటే గర్భిణీలు పోషకాహారన్ని తీసుకొవాలని వైసిపి నాయకులు అన్నారు . మంగళవారం మడుతూరు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషకాహారన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోటూరు సంజీవ్, ఎంపిటీసీ శనివాడ జువ్వాలనాయుడు , వైసిపి నాయకులు తోట వెంకటేష్ , చిన్ని గోవింద్, వి ఆర్ ఒ సత్యవతి అంగన్వాడీ కార్యకర్త , మహిళ పోలిస్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటిఎస్‌కు

# 411 మంది నగదు చెల్లింపు

### మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : ఓటిఎస్ పథకంలో 411 మంది నగదు చెల్లించారని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఓటిఎస్ పథకంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 411 మంది నగదు చెల్లించగా వీరిలో 146 మంది డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ పూర్తి చేశామన్నారు. అలాగే రుణాలు తీసుకోలేని 266 మంది లబ్ధిదారుల డాక్యుమెంట్లను కూడా రిజిస్టర్ చేశామన్నారు. ప్రజలంతా ఓటిఎస్ పథకం లబ్ధిపై అవగాహన చేసుకొని నగదు చెల్లించుకోవాలని ఆమె కోరారు.

## గ్రామ సచివాలయంలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్లు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమునిపట్నం పరిధిలోని గ్రామ సచివా లయంలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ల నియామకానికి సంబంధించి గ్రామ వాలంటీర్ గా పని చేయుటకు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మూల గుద్దు, కాపులుప్పాడ గ్రామ సచివాలయం లో ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతి పై బడి, ఈ ఏడాది జనవరి ఫస్ట్ నాటికి 18 పైబడి 35 లోపు వయస్సు ఉండాలన్నారు. అర్హత గలవారు.https://gramawardsachialayam. ap.gov.in/ GSWS/ Home/Main% ఆన్లైన్ ద్వారా 12,13 తేదీలలోపు పంపా లన్నారు. 17 న ధర ఖాస్తులు పరిశీలన,19న ఇంటర్వ్యూ, 20న ఎంపికయిన వారికి ఇంటిమేషన్ లెటర్,22న పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు తెలిపారు.


IN THE HONOURABLE COURT OF THE I ADDL. CHIEF METROPOLITAN MAGISTRATE AT VISAKHAPATNAM

Crl.M.P.330/2021 in DDR No. 2629/21 In C.C. No. / 2021

M/s Shriram Transport Finance Co. Ltd,
Anakapalli Branch, Rep. by Its A R M/GPA/Authorised Signatory
Jerripothula Srinivasa Rao S/o. Sanyasa Rao,
Resident of Visakhapatnam — Complainant

And:

NAGARAPU SRINIVASA RAO — Accused

To

NAGARAPU SRINIVASA RAO S/o. Sanyasi Rao, Hindu, age about 50 years, D No.6-10-18, Velpula Veedhi, Anakapalle, Visakhapatnam 531031

Notice In Crl.M.P.330/2021 in DDR No. 2629/21

Take Notice that the above named Complainant has instituted the above case against you under section 138 of NI Act. You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above case on 18.01.2022 at 10.30 A.M. In default of your appearance on that day the case will be heard and determined in your absence.

Visakhapatnam,
DT.06.01.2022

ADAPA VENKATESWARA RAO,
ADVOCATE,
D No. 44-45-35,
Narendra Nagar,
VISAKHAPATNAM-16



**IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**O.S. 1019/2019**

**Between :**
**YALAMALA NAGAMANI ...Plaintiff**
**And :**
**LANKA VENKATESH & 3 others ...Defendants**

**NOTICE**

**To**
**D2 : LANKA KOTESH**
**S/o. late Lanka Srinivasa Rao**
**Hindu, 30 years, R/at D.No.55-40,**
**Simhadri Colony, H.B.Colony,**
**Visakhapatnam.-530022.**

Please take notice that the above named Plaintiff has instituted the above case against you and the same stands posted to **19-01-2022** for your appearance, on that day at **10-30 A.M** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**B.V.R. MURTHY (Babu)**
**Advocate**
**Visakhapatnam-20**
**Cell No: 98491 24102**



**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భీమునిపట్నం వారి కోర్టులో**

**O.S.249/2019**

Between :-
వెంపాడ బంగారమ్మ ...వాది
And :-
1) వెంపాడ అప్పారావు రెడ్డి
2) వెంపాడ శ్రావణి ... ప్రతివాదులు
To :
**ప్రతివాది నెంబరు : 2**
**వెంపాడ శ్రావణి**
తండ్రి అప్పారావు రెడ్డి,
డోర్ నెం: 9-7-43/2,
సిక్స్ టేప్స్ జంక్షన్,
శివాజీపాలెం,
విశాఖపట్నం -17.

**దావా సమను**

పై నెంబరు దావాను వాది మీ పై మరియు ఇతర ప్రతివాదిలపై దావా షెడ్యూల్ ఆస్థి విషయంలో ఒకటవ ప్రతివాది, రెండవ ప్రతివాదికి రాసిన గిఫ్ట్ దస్తావేజు చెల్లదని డిక్లరేషన్‌కి పై కోర్టు వారి ఎదుట దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ యొక్క హాజరు నిమిత్తము **తేది 25-02-2022కి** వాయిదా అయి వున్నది. సదరు తేదీన మీరు ఉదయం **గం॥10-30 ని॥లకు** స్వయముగా గాని లేదా మీ ద్వారా ఆర్డరు పొందిన వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి సదరు పై దావా విషయములో మీకేమైన ఆక్షేపణలు, అభ్యంతరములు ఉన్న తెలియజేసుకొనవలెను. లేనిచో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని తలంచి పై దావా మీకు పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(By order of the Hon'ble Court)

**B.SUDHAKARA REDDY**
Advocate
Visakhapatnam.
**Cell : 9440131709**



**IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**

**I.A.807/2021 in O.S.388/2021**

Between
1. Karri Veera Brahma Reddy
2. Padala Subba Reddy ...Petitioners/Plaintiffs
And
Kovvuri Satyanarayana Reddy ...Respondent/Defendant

**NOTICE**

To,
**Respondent / Defendant :**
**Kovvuri Satyanarayana Reddy,** S/o.late Gangi Reddy, Hindu, aged 52 years, R/at.D.No.49-33-4, Second Floor, Saraswathi Nilayam, Ramalingeswara Swamy Temple back side, Lalithanagar, Akkayyapalem, Visakhapatnam-530016.

The above named petitioners/plaintiffs has filed the above I.A. for attachment of the petition schedule house property situated in Mahendrawada Village, Anaparthy Mandal, East Godavari District, Andhra Pradesh, and the Hon'ble Court was pleased to issue show cause notice to the respondent directing to furnish security within three days from the date of service of notice to you and as you have intentionally avoided service of notice the Hon'ble Court was pleased to order issuance of notice to you by way of substituted service of the above I.A. Notice i.e., by way of paper publication. You are hereby summoned to appear before the above mentioned Court on **31-01-2022 at 10.30 A.M.** in person or through an Advocate in the above I.A. or else the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)

**P.SUBBA REDDY, P.V.U.MAHESH &**
**G. SATYAM NAIDU**
Advocates
Visakhapatnam.
**Cell : 7386239666**



**IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**

**O.S.388/2021**

Between
1. Karri Veera Brahma Reddy
2. Padala Subba Reddy ...Plaintiffs
And:
Kovvuri Satyanarayana Reddy ...Defendant

To,

**SUMMONS**

**The Defendant :**
**Kovvuri Satyanarayana Reddy,** S/o.late Gangi Reddy, Hindu, aged 52 years, R/at. D.No.49-33-4, Second Floor, Saraswathi Nilayam, Ramalingeswara Swamy Temple back side, Lalithanagar, Akkayyapalem, Visakhapatnam-530016.

The above named plaintiffs has filed the above suit for recovery of money basing on the promissory note and for costs of the suit, etc., and the Hon'ble Court was pleased to order issuance of notice to you by way of substituted service of summons i.e., paper publication as you have intentionally avoided service of notice. You are hereby summoned to appear before the above mentioned Court on **31-01-2022 at 10.30 A.M.** in person or through an Advocate in the above case or else the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)

**P.SUBBA REDDY, P.V.U.MAHESH &**
**G. SATYAM NAIDU**
Advocates
Visakhapatnam.
**Cell : 7386239666**



**IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**IA 345/2019 in O.S. 189/2014**

**Between :**
గొలగాని పెద్దిలు **..Petitioner/Plaintiff**
**And :**
గొలగాని రాము **& others ... Respondents/Defendants**

**NOTICE**

**To**
**R3 :** ముద్దాడ అచ్చియ్యమ్మ, **W/o.** విశ్వనాథం, 58-30-12/1, సాకేత పురం, ఎన్ఏడి కొత్త రోడ్డు, విశాఖపట్నం.
**R4 :** బర్ల పద్మ, **W/o.** వెంకట శ్రీనివాస్, 58-30-12/1, సాకేత పురం, ఎన్ఏడి కొత్త రోడ్డు, విశాఖపట్నం.

Please take notice that the above named petitioner/Plaintiff has instituted the above case against you and the same stands posted to **18-01-2022** for your appearance, on that day at **10-30 A.M** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**K.MARUTHY**
**Advocate**
**Visakhapatnam.**
**Cell No: 9703587559**

# విజయభాను సంపాదకీయం

## భావితరానికి బంగరుబాటలు

రేపటి ఉద్యోగాలకు అత్యవసరమైన నైపుణ్యాలను గుర్తించడం, నేటి విద్యార్థుల్లో వాటికి ప్రోదిచేసేలా కార్యాచరణ రూపొందించడం, ఆ మేరకు పిల్లల సామర్థ్యానికి పదునుెపెట్టడం- నవతరం భవితకు బంగరుబాటలు వేసే విశిష్ట విధానాలివి. సింగపూర్, జర్మనీ ప్రభృత దేశాలు ఆ మేరకు ప్రత్యేక కార్యక్రమాలతో తమ విద్యార్థులను ప్రణాళికాబద్ధంగా సానపడు తున్నాయి. తద్భిన్నంగా కాలంచెల్లిన పాఠ్యప్రణాళికలతో దేశీయంగా చదువులు చట్టుబండలవుతున్నాయి. భారతీయ పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్యంతో 'వీబాక్స్' సంస్థ వెలువరించిన 'ఇండియా నైపుణ్యాల నివేదిక-2021' ప్రకారం- దేశవ్యాప్తంగా నూతన ఎంసీఏ పట్టభద్రుల్లో ఉద్యోగాలు సాధించగలిగిన సమర్థులు కేవలం 22శాతం. పాలిటెక్నిక్ పరిస్థితీ అధ్వానమే! దాన్ని పూర్తిచేస్తున్న వారిలో మూడొంతుల మంది తగిన నైపుణ్యాలను ఒడిసిపట్టలేకపోతున్నారు. ఎంబీఏ, ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సగంమందికి పైగా సామర్థ్యాల లేమితో ఉద్యోగాల సాధనలో వెలాతెలాపోతున్నారు. 'భారతరత్న' సీఎన్ఆర్ రావు గతంలో ఉద్ఘాటించినట్లు- పాఠ్యాంశాల నవీకరణలో చురుగ్గా వ్యవహరించని విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలదే ఈ పాపం! పాఠ్యపుస్తకాల నుంచి పరీక్షల నిర్వహణ వరకు మేటవేసిన పలు సమస్యలతో బడి చదువులూ అదే తీరుగా వట్టిపోతున్నాయన్నది యథార్థం. కొవిడ్ మహమ్మారి విజృంభించి విద్యాప్రమాణాలు మరీ దిగనాసిపోయిన దుస్థితిలో... 2022-23 విద్యాసంవత్సరానికి బోధనా ప్రణాళికల హేతుబద్ధీకరణకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) సమాయత్తమవుతోంది. సంక్షోభ సమయంలో పిల్లలపై భారం తగ్గించేందుకు పాఠ్యపుస్తకాల్లో మార్పులుచేర్పులు చేయాలని ఆ సంస్థ తాజాగా నిశ్చయించింది. తరగతి గదిలో మూసవిధానాల దుష్ఫలితంగా భారతీయ విద్యార్థుల్లో అత్యధికులు జ్ఞానార్జనలో విఫలమవుతున్నారని యునిసెఫ్ లోగడే హెచ్చరించింది. దేశాభివృద్ధికి విఘాతకరమైన ఆ దురవస్థ తొలగిపోవాలంటే- అన్ని స్థాయుల పాఠ్యప్రణాళికలూ ఎప్పటికప్పుడు నవ్యతను సంతరించుకోవాలి. మార్కులు, ర్యాంకులే లక్ష్యంగా సాగే బట్టీ చదువుల్ని వదిలిపెట్టి భావితరానికి జీవన నైపుణ్యాలను అందించే మేలిమి విద్యావ్యవస్థను కొలువుతీర్చాలి! చిన్ననాటి నుంచే వృత్తివిద్యలను బోధిస్తే, ఏ దశలో చదువుకు దూరమైనా పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడగలరన్నది మహాత్ముడి మేలిమి సూచన. దశాబ్దాలుగా దాన్ని నిర్లక్ష్యం చేసిన పాలకుల పుణ్యమా అని దేశీయ యువశక్తి నీరుగారిపోతూ, నిరుద్యోగ భూత కబంధ హస్తాల్లో విలవిల్లాడుతోంది. సమగ్ర శిక్షా పథకం కింద దేశవ్యాప్తంగా 14 వేలకు పైగా పాఠశాలల్లో దాదాపు 16 లక్షల విద్యార్థులకు వృత్తివిద్యా బోధన కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రకటించింది. దేశీయంగా మొత్తం బడిపిల్లల సంఖ్య(పాతిక కోట్ల మందికి పైగానే)తో పోలిస్తే అది చాలా స్వల్పం. పాఠశాలల్లో వృత్తివిద్యలను సమధికంగా ప్రోత్స హిస్తూనే- డిగ్రీ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన 'జీవన్‌కౌశల్' ప్రణాళికను పూర్తిస్థాయిలో పట్టాలకు ఎక్కించాలి. 21వ శతాబ్ది నైపుణ్యాలైన సృజనాత్మకత, విమర్శ నాత్మక బుద్ధి కుశలత, సాంకేతిక ప్రజ్ఞ, సంభాషణ, సమస్యా పరిష్కార సామర్థ్యాలను విద్యార్థుల్లో ఇనుమడింపజేసేలా పాలకుల కార్యాచరణ పదునుతేలాలి. 2030 నాటికి 30 కోట్ల మంది భారతీయ యువతీ యువకు లకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రైస్‌వాటర్‌కూపర్స్, యునిసెఫ్ ఇటీవల ముందుకొచ్చాయి. కనీస మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరతతో కునారిల్లుతున్న పాఠశాలల స్థితిగతులు సత్వరం మెరుగు పడితేనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పునాదులు పటిష్ఠ మవుతాయి. అంతర్జాతీయ శక్తిగా భారతదేశం వెలుగు లీనాలంటే- చదువుల్లో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టి, భావి తరాన్ని నిపుణ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు ముందడుగు వేయాల్సిందే!

# వార్డులో విద్యుత్ కాంతులు విరజిమ్మిన గంకల కవిత అప్పారావు

## అభివృదే ధ్యేయంగా దూసుకుపోతున్న గంకల





కంచరపాలెం (విజయభాను న్యూస్) : ఉత్తర నియోజకవర్గం 48వ వార్డులో వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల.కవిత అప్పారావు మంగళవారం నాడు గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలలో వచ్చిన పిర్యాదు మేరకు,వార్డులో అంధకారంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి వార్డులో విధులలో చీకటి ప్రదేశాలలో వీధి దీపాలు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా గంకల.కవిత అప్పారావు నేరుగా విధులలో ప్రజల మధ్యకు వెళ్లి జీవీఎంసీ ఎలక్ట్రికల్ అధికారులను సమన్వయం చేసుకుంటూ వార్డులో నూతన విద్యుత్ కాంతులను ఏర్పాటు చేసారు.వార్డ్ ప్రజల అభివృదే ద్యేయమని గంకల తెలిపారు.వార్డులో ప్రజా సమస్యల పట్ల త్వరలో గంకల పరిష్కార వేదిక ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.పండుగ పూట ప్రతి ఇళ్ళు ఆనందంగా ఉండాలని కోరారు.సంక్రాంతి రాకముందే వీధిలో విద్యుత్ కాంతులు వెదజలడం పట్ల వార్డ్ ప్రజలు హార్షం వ్యక్తం చేసారు.గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం తమ వార్డ్ సమస్యలు సత్వార పరిష్కారం అవుతున్నాయని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అరకు పార్లమెంట్ ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలి

## అరకు ఎంపీ గొడ్డేటి మాధవి



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కరోనా థర్డ్ వేవ్, ఒమిక్రాన్ కేసులు గత కొద్ది రోజులుగా దేశంలోనూ, రాష్ట్ర వ్యాప్తంగా పెరుగుతున్న దృష్ట్యా అరకు పార్లమెంట్ ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని అరకు ఎంపి గొడ్డేటి మాధవి పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె విలేకరులతో ఫోన్లో మాట్లాడారు. మాస్క్ లేనిదే బయటికి వెళ్లకూడదని, తప్పనిసరిగా శానిటైజర్లను ఉపయోగించాలన్నారు. మరీ ముఖ్యంగా భౌతిక దూరం పాటించి, సమావేశాలు, గుంపులుగా తిరగడం మానేయాలని కోరారు. కొత్త కరోనా వేరియంట్ విజృంభిస్తున్న తరుణంలో అందరం తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. కరోనా వ్యాక్సిన్ వేయించుకున్న వారి మీద దీని ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని, కాబట్టి ఇప్పటికీ వ్యాక్సిన్ వేయించుకొని వారు ఎవరైనా ఉంటే తక్షణం వ్యాక్సిన్ వేసుకోవాలని కోరారు.

# సాంప్రదాయాల సమాహారమే సంక్రాంతి

## - రామాయణ వాస్తవ రహస్యాలు పుస్తకావిష్కరణ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సంస్కృతి, సాంప్రదాయాల సమాహారమే సంక్రాంతి పర్వదినము అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. మంగళవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్లో ప్రజాపితా బ్రహ్మకుమారీస్, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం సంయుక్తంగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ బోగి, సంక్రాంతి, కనుమ పండగలు మన సాంప్రదాయాలను కాపాడుకొనేందుకు దోహదపడతాయన్నారు. దేశమంతా జరుపుకొనే అతిపెద్ద పండుగ సంక్రాంతి అని కాబట్టి ప్రతి ఒక్కరు ఈ పండుగను సంతోషమయంగా జరుపుకోవాలని కోరారు. ఇదే సమయంలో కఠిన నిబంధనలు పాటించాలని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాని మేయర్ విజ్ఞప్తి చేసారు. గౌరవ అతిధిగా హాజరైన డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ మట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం అనవాయితీగా వస్తుందనన్నారు. గ్రామీణప్రాంతాలలో సంక్రాంతిని మరింత ఘనంగా నిర్వహిస్తానన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతియేట క్రమం తప్పకుండా అన్ని పండగులు నిర్వహిస్తున్నామన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తమ పాలకవర్గం పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి పర్వదినం, గొప్పతనం విశిష్టతను శ్రీనుబాబు తెలియజేసారు. బ్రహ్మకుమారీస్ ప్రతినిధి బి.కె. రామేశ్వరి మాట్లాడుతూ బోగిరోజు ప్రతిఒక్కరు తమ పీడిత బాధలను వదిలించుకోవాలని బోగి మంటలు వేయడం జరుగుతుందన్నారు. సంక్రాంతి రోజు పెద్దలను స్మరించుకోవడం, మకర సంక్రాంతిరోజు పూజాది కార్యక్రమాలు నిర్వహించడం శు భపరిణామమన్నారు. కనుమ రోజు పశుపక్షాధులను పూజించి స్మరించుకోవడమే ప్రత్యేకత అన్నారు. విజెఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజపట్నాయక్ అధ్వర్యంలో స్కూల్టిఫ్ థియేటర్ ఆర్ట్స్ చిన్నారులు ప్రదర్శించి సంక్రాంతి సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో వేణుగోపాలరెడ్డి రచించిన రామాయణ వాస్తవ రహస్యాలు పుస్తకాన్ని అతిధులు చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం అందరికి బ్రహ్మకుమారీస్ స్వీట్స్, జ్ఞాపికలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో రైల్వే న్యూకోలనీ బ్రహ్మకుమారీస్ ప్రతినిధి శశికళ, విజెఫ్ కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరరావు, ఎమ్ఎస్ఆర్ ప్రసాద్, గిరిబాబు, గయాజ్ తదితరులు అంత పాల్గున్నారు. జర్నలిస్టుల అందరికి అతిధులు సంక్రాంతి పర్వదిన శుభకాంక్షలు తెలియజేసారు.

# పంచాంగం


మాసం : మార్గశిర; తిథి : దశమి సా..6.34; భరణి సా.4.11; తె.వ.5.17ల

బుధవారం 12-01-2022

a **మేషం** : విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసు కోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిర చరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పు దారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదు రవుతుంది. d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండ టం శ్రేయస్కరం. e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగు తాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవ హారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి. f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టు కుంటారు. ఎప్పుటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవు తాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది. g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది. h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగ లవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది. i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకు తనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవు తారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. k **మీనం** :దైవ పుణ్య కార్య క్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి.

# విశ్వసిస్తేనే భగవద్దర్శనం

## సంకీర్తన



భగవంతుడు సాధు రక్షణార్థం, ధర్మ సంస్థాపనార్థం ఏ రూపంలోనైనా గోచరించగలడు. అదే భగవంతుని అవతార విశిష్టత. ఆయనను సంపూర్ణంగా విశ్వసించక పోతే బాధపడక తప్పదు. విశ్వసిస్తే ఆత్మగత సంబంధం ఏర్పడుతుంది. దేవుడి శక్తి మనలో నిండి ఉంటుంది. కనుక అప్పుడు ఎవరిలోనైనా దైవత్వం కనపడుతుంది. ఇలాంటి భావం అందరిలో ఏర్పడకపోవడానికి కారణం, దేవుడు లేడని కాదు మనకు దేవుడు కనపడాలన్న కోరిక బలంగా లేకపోవడం. కోరికలు మహారాజును కూడా కటిక పేదవాడిగా మార్చగలవు.

కనుక భక్తులు కోరికలకు దూరంగా భగవంతుడికి దగ్గరగా ఉండేం దుకు ప్రయత్నించాలి. మనకు అవసరమైనవన్నీ భగవంతుడే అడక్కుండా సమ కూరుస్తాడు. మనం కోరుకున్న కోరికలలో ఏవైనా తీర లేదంటే అవి మనకు మేలు చేయనివని దేవునికి అనిపించి ఉండాలి.

అందుకే పరమాత్మ మనకు అనుగ్రహించలేదని తెలుసుకోవాలి. ఈనాడు భగవంతుని గురించి వినడానికి ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. అయినా వారిలోని అశాంతిని పారదోలు కోలేకుండా వున్నారు. ఎన్నో ఉపదేశాలు వింటున్నారు. ఎన్నో సేవాకార్యక్రమాలు వ్యక్తిగతంగా, సామాజిక పరంగా చేస్తున్నారు. అయినా వారిలో శాంతి లేదు.

వినడమొక్కటే సరిపోదు. భక్తితో భగవంతుడిని సేవించినప్పుడే బ్రతుకు పునీతమవుతుంది. మనః పూర్వకంగా భగవంతుణ్ణి ధ్యానించే వారికి అసంతృఎప్తి అనేది వుండదు. తన గురించి మనకెంత తెలుసునని ఆయన ఆలోచించడు, ఆయన కోసం మనమెంత తపిస్తున్నామనేదే ఆయన వీక్షణ. దేవుడు మన భక్తి విషయంలో సదా మేల్కొనేట్టుగా మన పూజలు వుండాలి. అంతేగానీ ఉన్నాడో లేడోనని పది మందిని పోగేసి మీమాంసలు చేయవద్దు. సంశయాత్ము లకు భగవంతుడు సందేహా స్పదుడే! దైవ కార్యా లకు వచ్చే విఘ్నాలను దైవమే పోగొట్టాలి. తన శక్తి పైన గాక పరమాత్మ శక్తి పైన ఆధారపడి జీవించే వాడు భక్తుడు. మూడవ నేత్రం ముక్కంటికే గాదు, మనుష్యులందరికీ ఉంది. అదే జ్ఞాన నేత్రం. ఎవరికి జ్ఞాననేత్రం తెరుచు కుంటుందో వారు గర్వాన్ని దగ్ధం చెయ్యగలరు.

సర్వం జ్ఞాన ప్లవే నైవ వృజినం సంతరిష్యసి జ్ఞానమనే తెప్పచే పాపరాశిని దాటగలవని శ్రీకృష్ణుడు గీతలో బోధించాడు. భగవంతుని యందు సంపూర్ణ విశ్వాసం వుంచిన వాడికి జగమంతా వెలుగులే!



# అరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో అనిత ఆకస్మిక మరణం

## చాలా బాధాకరం





అరకు (విజయభాను న్యూస్) : అరకు మార్కెట్ యార్డ్ చైర్మెన్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో అక స్మాత్తుగా స్వర్గస్తులయ్యారన్న విషయం తెలుసుకుని సోమవారం ఉదయం హుటాహుటిన ఆ గ్రామానికి చేరుకుని సంతాపం వ్యక్త పరిచినవైస్ ఎంపీపీ కొర్ర సుమాంజలి. సోమవారం సుంకరమెట్ట పంచాయితీ,పెద్ద గంగుడి గ్రామంలో, వైసీపీ నేతలతో కలిసి అరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ అనిత పార్థివదేహాన్ని పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. అరకు వ్యాలీ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు కొర్ర సుమాంజలి. ఈ సందర్భంగా.మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా అరకు మార్కెట్ యార్డ్ ఏర్పడిన పిమ్మట అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆశీస్సులతో మొట్టమొదటి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి,అరకు మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ఆమె చేసిన సేవలు ఎనలేనివి.మన నుండి దూరం కావడం బాధాకరం.

ఆమె మరణం పార్టీకి తీరని లోటు అని,ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తపరుస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు మండల అధ్యక్షుడు కొర్ర గాసి,మాజీ ఎంపీటీసీ సుందర్ రావు,మండల నాయకులు కొర్ర బలరాం, బోయి సోమర,నరేష్ తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

# నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలంటూ

## చోడవరంలో టీడీపీ నాయకులు నిరసన



ఎంపీడీవో శ్యాంసుందర్ కు వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

చోడవరం(విజయభాను న్యూస్) : రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలంటూ చోడవరం పట్టణంలో టిడిపి నాయకులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు నియోజక వర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు ఆధ్వ ర్యంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేప ట్టారు. అనంతరం ఎంపిడిఓ దుర్గా శ్యాం సుందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లు నాయుడు మాట్లా డుతూ ధరలు పెరగడం వల్ల పేద వాడు బతికే పరిస్థితి లేదని, విమర్శిం చారు. ప్రభు త్వం తక్షణం నిత్య వసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెదబాబు, మాజీ జడ్పిటిసి సభ్యులు కని శెట్టి మత్స్య రాజు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, టిడిపి నాయకులు చిన్న, దొడ్డి కిషోర్, ముడుసు గోవిందా, పల్ల అర్జున్, జెట్టి మాణిక్యం, రావి కమతం, బుచ్చయ్య పేట, రోలుగుంట మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# రద్దు చేసిన ఎన్జీవో, ఎఫ్‌సిఆర్ఎ అన్నింటిని పునరుద్ధరించాలి

## రాజధాని పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్ తరంగా డిమాండ్

అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్): రద్దు చేసిన ఎన్జీవో, ఎఫ్ సి ఆర్ ఎ, లన్నింటిని పునరుద్ధరించాలని రాజధాని పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్ తరంగా డిమాండ్ చేశారు.మత స్వేచ్ఛ పేరుతో వ్యక్తి స్వేచ్ఛను హరించే చట్టాలను తక్షణమే రద్దు చేయాలన్నారు.వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం లో క్రైస్తవ సంఘాల పెద్దలతో కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు అండగా నిలబడి కాపాడవలసిన ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం నేడు దళితుల మీద కేసులు బనాయించి జైల్లో పెట్టే పరిస్థితులు దాపరించడం అన్యాయమన్నారు. క్రైస్తవులు దళితులకు రాజ్యాంగం మత స్వేచ్ఛ చట్టాలపై ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.రాజ్యాంగం తో పాటు సిఆర్పిసి ఐపీసీ సమాచార క్రైస్తవులు ప్రతి వ్యక్తికి పంపిణీ నీ చేయాలని కోరారు. దేశంలో రాష్ట్రంలో సంఘ విద్రోహ చర్యలకు దిగుతూ సమాజంలో అలజడి సృష్టిస్తూ శాంతి ప్రయోజనాలకు భంగం పరుస్తున్న ఆర్ఎస్ఎస్,బజరంగదళ్ విహెచ్పి ఇతర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డిసెంబర్ నెలలో అనేక చర్చి లను కూలగొట్టినా ప్రభుత్వాలు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు.క్రైస్తవ అణిచివేత చట్టాలను నిర్మూలించిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. లేనిపక్షంలో క్రైస్తవలంతా ఐక్యంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పిఏఎఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పి సురేష్,ఎం ఆశ్వంత్, జార్జ్ బాబు,ఎస్ మోహన్ రావు, శ్యాముల్, ఎం రమణ తదితరులు పాల్గొన్నారు.

# ధరలు దిగిరావాలి-జగన్ దిగిపోవాలి



పాడేరు (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిత్యావసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే పెరిగిన కరెంటు బిల్లులు,పెట్రోల్ ధరలు, పన్నుల భారలతో పాటు నిత్యావసర ధరలు ఆకాశానికి అందుకుందని, ధరల భారంతో ప్రజలను కుంగదీస్తుందని, పేద ప్రజలు సంక్రాంతి పండుగను కూడా ఆనందంగా జరుపుకోలేని స్థితికి తెచ్చారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రంజాన్ తోఫా, సంక్రాంతి కానుకలు ప్రజలకు నేరుగా అందించే వారుని, ప్రస్తుత ప్రభుత్వం సంక్రాంతి వసూళ్ళు చేస్తుందని ఆమె ఎద్దేవా చేశారు. ఉద్యోగులకు పిఆర్సి ప్రకటించినప్పటికీ, ఉద్యోగు లకు పిఆర్సి అనుకూలంగా లేకపోవ డంతో ఉద్యోగులు సంతోషంగా లేరన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఉసే ఎత్తకపోవడం దయనీయంగా ఉందన్నారు. ప్రతి మానవుడికి సొంత ఇంటి నిర్మించుకోవాలనేది ఒక స్వప్నం, ఒక కళ అటువంటి తరుణంలో ఎన్నడూ లేని విధంగా ఇసుక రేట్లు ఒకటికి మూడింతలు పెంచి సామాన్యుడు ఇల్లు కట్టుకోవడ మనేది కలగానే మిగిల్చారన్నారు. ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న వాగ్దానాన్ని జగన్ రెడ్డి నిలుపు కోవాలన్నారు. రెండున్నర లక్షల ఉద్యోగాల భర్తీకి తక్షణం చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహ శీల్దార్ కు వినతి అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్ర మహిళ కార్యదర్శి బొర్ర విజయ రాణి, యువత రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, అరకు పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి గంగపూజ శివకుమార్, అరకు పార్లమెంట్ కార్యనిర్వాహణ కార్యదర్శి వెంకట కుమారి, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు రాము, జి మాడుగుల మండల అధ్యక్షులు సొమ్మెలి చిట్టిబాబు, పాడేరు మండల అధ్యక్షులు కుడి రాంనాయుడు,వర్తన నీలకంఠం, గుత్తులపుట్టు సర్పంచ్, సాగేని బాబురావుపడాల్, కె,మత్యరాజు, కొయ్యురు కుమారి, మధు ,అవన్య ప్రసాద తదితరులు పాల్గొన్నారు.




# ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అ శాస్త్రీయమైన పి ఆర్సి ఫిట్మెంట్ ను, నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఏ పి టి ఎఫ్ రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం పిలుపు మేరకు భీమిలి ఎమ్మార్వో కార్యాలయం వద్ద మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొటాన శ్రీనివాసరావు మాట్లాడుతూ ముప్పయి శాతం వెంటనే ప్రకటించాలని, సి పీ ఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత హెచ్ ఆర్ ఎ విధానాన్ని కొనసాగించాలని, ఉన్నత పాఠశాలలో 3,4,5 తరగతుల విలీనం ఉత్తర్వులు రద్దు చేయాలని, డీఎ బకాయిలు వెంటనే విడుదల చేయాలనీ అన్నారు. అనంతరం ఈ డిమాండ్లతో ఎమ్మార్వో కి మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి. మురళీ కృష్ణ, బి. సూర్యనారాయణ, భీమిలి అర్బన్ నా యుకులు వెరుపండ. నాగభూషణరావు, డి .దాలయ్య బాబు, ఆనందపురం, పద్మనాభం మండల అధ్యక్ష, కార్య దర్శులు, ఏపీటీఎఫ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు భోగిపళ్లు వేడుక



యానాం(విజయభాను న్యూస్) : ఓల్డ్ ఏజ్ హెూమ్ ఆధ్వర్యంలో బేబీ కేర్ యూనిట్ ప్రారంభించి మూడు సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా ఓల్డ్ ఏజ్ హెూమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు బేబీ కేర్ లో ఉన్న చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసి భోగి,సంక్రాంతి, కనుమ పండుగల పర్వదినాన్ని పురస్కరిం చుకుని బొమ్మల కొలువు, భోగి పళ్ళు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక చిన్నారుల ఆనందనిలయంలో ఏర్పాటుచేసిన ఈ భోగి పళ్ళు ఈ కార్యక్రమానికి మల్లాడి కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులను భోగి పళ్ళు తో దీవించారు ఈ కార్యక్రమంలో...

పెసల గంగయ్య , పెండెం సూర్య ప్రకాష్ ,తోట రాజు, గుత్తుల రామారావు, మాజేటి సత్య భాస్కర్, మల్లాడి సామేలు, మల్లాడి సత్తిబాబు కొమ్మిరెడ్డి వాసు కాపగంటి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు, విద్యుత్ సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కొయ్యూరు (విజయభాను న్యూస్) బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు మంగళవారం మండలంలోని తాగునీరు, విద్యుత్, దీర్ఘకాలిక వ్యాధులతో, భూసమస్యలతో బాధపడుతున్న కుటుంబాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు దాటిన కనీస సదుపాయాలు అందించని స్థితిలో ఉందన్నారు. పేదల బాధలను పట్టించు కోలేదని ఎద్దేవా చేశారు. ప్రజాసమస్యలు పట్టించుకోకపోతే ప్రజల పక్షాన నిలబడి బిజెపి ఉద్యమం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అప్పలరాజు, బిజెపి సీనియర్ నాయకులు వి.రామచందర్, బిజెపి గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శులు అరిమెల రాజు, కె.ఆనందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకరి వీరబాబు, ఉల్లి పోతురాజు, మండల ప్రధాన కార్యదర్శి నూకరాజు, గిరిజన మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రరావు పాల్గొన్నారు.


# గ్రామ ప్రజలు లేని గ్రామ సభ

### - సచివాలయం సిబ్బంది, ఆశావర్కర్ల తో సమావేశం
### - ప్రజా సమస్య ల పై దృష్టి పెట్టాలని ప్రతి పక్షం డిమాండ్



అనంతగిరి (విజయభాను న్యూస్) : ప్రజలు రాని గ్రామ సభ ఎందుకుఅ ని ఎంపీటీసీ, వైస్ సర్పంచ్ సభ సమావేశం కాసేపు జరగ కూడదని ప్రజలెవరకీ సభగురించి అధికారులు తెలియపరచలేదని అందు వలన ప్రజలెవరూ రాలేదని సభవాయిదావేయాలని వారు కోరడం జరిగింది జెడ్పీ టీసి గంగరాజు వారికి నచ్చజెప్పి సభజరిగేటట్లుగా చేసారు. అనంతగిరి మండల ఎంపీపీ శెట్టి నీలవేణి అనంతగిరి మండల జడ్పీటీసీ గంగరాజు సభ సమావేశం లో మాట్లాడుతూ ఎన్నికలవరకే పార్టీ లు ఉండాలని తరువాత ప్రజాసమస్యలు తీర్చడానికి అందరూ కృషి చేయాలని వారు కోరారు, అనంతరం ప్రజా సమస్య లు చెప్పటానికి ప్రజలు లేక సచివాలయం సిబ్బంది తో ప్రారంభం జరిగింది కాని గ్రామ ల లో నీటి సమస్య ఉంది ని %చీ=జు+ూ% సిబ్బంది హాజరు కాలేదు ని అంగన్వాడీ సూపర్ వైజర్ రాలేదని గ్రామాలలో ఇకెవైసి లేక రైతు లు కి రైతు భరోసా లేదని పంచాయతీ లో నాటు సారా చాలా ఎక్కువ తయారు చేస్తున్నారని జల్ జీవన్ భీంపోలు, నందకోట, చిమిడి పల్లి మూడు గ్రామ లకి వచ్చింది ని ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు రైతు ల కి అందలేదు ని పంచాయతీ లో గ్రామ ల లో దోమలు చాలా ఎక్కువ ఉన్నాయి ని గ్రామ ప్రజలు బ్లీచింగ్ పౌడర్ అడిగితే లేదుని చెపుతున్నారు ని ప్రతి పక్షం ప్రజలు కోసం ప్రజా ప్రతి నిధులు పనిచేయడం లేదని చాలా దారుణం గా అడ్డగోలుగా డిపారం భూములు అమ్మకం జరుగుతుంద ని రెవిన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి ని ప్రజా ప్రతినిధులు ప్రజలు కోసం పనిచేయాలి ని ప్రజలు రాకపోవడం వలన సభ సమావేశం తొందరగా ముగింపు జరిగింది ని ఈ కార్యక్రమం లో భీం పోలు సర్పంచ్ బీమ్మలమ్మ అనంతగిరి మండల ఎంపీపీ శెట్టి నిల వేణి, అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు, ఎంపీటీసీ అశోక్ కుమార్, కో అప్షన్ సభ్యులు మదీన, వైస్ సర్పంచ్ మామిడి అప్పలకొండ, మాజీ సర్పంచ్ జన్ని చిన్నయ్య, సచివాలయం సిబ్బంది,పంచాయతీసచివాలయసిబ్బంది ఇతర శాఖల వారు పాల్గొన్నారు.

## రెండవసారి ఎంపీపీగా ఎన్నికైన కుంతూరు కనకాలమ్మని సత్కరిస్తున్న పాడేరు ఎమ్మెల్యే



పాడేరు (విజయభాను న్యూస్): స్థానిక ఎన్నికలలో పాడేరు మండలం నుండి రెండవ ఎమ్.పి.పి గా ఎన్నికైన కుంతూరు కనకాలమ్మని సోమవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి మరియు డా.తమర్భ నర్సింగరావు దంపతలను మర్యాద పూర్వకముగా కలిసారు.ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి రెండవ ఎమ్.పి.పి గా ఎన్నికైన కుంతూరు కనకాలమ్మని దుశ్శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమములో చింతపల్లి జెడ్.పి.టి.సి పోతురాజు బాలయ్య, పాడేరు ఎమ్.పి.పి సొనారి రత్నకుమారి పాడేరు మండల సీనియర్ నాయకులు సొనారి వెంకటరమణ , చింతపల్లి వై.ఎస్.ఆర్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ మోరి రవి పాల్గొన్నారు,

# ఘనంగా సంపత్ విద్యానికేతన్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

### విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపాల్ అశాజ్యోతి



పరవాడ (విజయభాను న్యూస్) : జివిఎంసి 79వ వార్డులో గల లంకెలపాలెం గ్రామంలో ఉన్న శ్రీ సంపత్ విద్యానికేతన్ లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంక్రాంతి సంబరాల్లో బాగంగా ముగ్గులుపోటీలు నిర్వహించారు. గెలిపొందిన విజేతలుకు స్కూల్ ప్రిన్సిపాల్ అశాజ్యోతి చేతులుమీదగా బహుమతి ప్రదానం చేశారు. అనంతరము స్కూల్ ప్రిన్సిపాల్ అశాజ్యోతి విజయభాను ప్రతినిథితో మాట్లడుతూ ప్రతిఏడాది లాగే ఈ ఏడాదికూడా సంక్రాంతి సంబరాలు స్కూల్ లో ఘనంగా నిర్వహించ మన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు మరియు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న మోదకొండమ్మ అమ్మవారి తీర్థం

**ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు - అమ్మవారి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణలో కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్ పర్సన్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి వెల్లడి**

**- ఆలయ కమిటీ కార్యవర్గం సమక్షంలో హుండీ లెక్కింపు**



పాడేరు (విజయభాను న్యూస్) : ప్రతి ఏటా సంక్రాంతి అనంతరం నిర్వహించే ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం, గిరిజనుల ఇలావేల్పు శ్రీ మోదకొండమ్మ తల్లీ తీర్ధ మహొత్సవాలను ఈ నెల 23న ఘనంగా నిర్వాహించేందుకు నిర్ణయించామని పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వెల్లడించారు. మంగళవారం సాయంత్రం స్థానిక అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కె. సింహాచలం నాయుడు అధ్యక్షతన ఆలయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా అమ్మవారి నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గారు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే విధంగా కాకుండా మరింత రెట్టింపుగా ఈ ఏడాది అమ్మవారి తీర్థాన్ని నిర్వహిస్తామని చెప్పారు. తీర్థం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

# మండలంలో హౌసింగ్ జెసి కల్పనా కుమారి పర్యటన



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలంలో మంగళవారం విశాఖ జాయంట్ కలెక్టర్ (హౌసింగ్) కల్పనాకుమారి మంగళవారం పర్యటించారు.ఈ పర్యటనలో ప్రధానంగా కలపాక గ్రామంలో జరుగుతున్న జగనన్న కాలనీల నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం ఓటియస్ పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇందులో భాగంగా జగనన్న శాస్వత గృహహక్కు పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం నిర్ధేశించిన మొత్తాన్ని ఏకకాలంలో లబ్దిదారులు చెల్లించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం అయ్యేలా చూడాలని ఈ సందర్భంగా అధికారులకు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమసుందర్రావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు,హౌసింగ్ డిఇ ఏవివిఎస్ ఎన్ రాజు,హౌసింగ్ ఏఇ ఎమ్ ఎస్ ఎన్ రెడ్డి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో సామాన్యులకు అన్నింటా పెనుభారం




గాజువాక : (విజయభాను న్యూస్): జగన్ పాలనలో సామాన్యులకు అన్నింటా పెనుభారమని, ప్రభుత్వం గద్దె దిగేదాకా తమ పోరాటం కొనసాగుతుందని, వైసీపీ పాలనలో సామాన్యులకు కష్టాలు తప్పడం లేదని మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ వైఖరి, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలపై తెలుగుదేశం ఆధ్వర్యంలో గాజువాక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ,..

గతంలో ఎన్నడూ చూడని సంక్షోభ పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని,సంక్షేమాన్ని పక్కన పెట్టి నిరంకుశ పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. పెరిగే ధరలకు హద్దే లేదా. ఏలేవాడికి బుద్ధేలేదా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, నాయకులు ప్రసాదుల శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు సంఘం సభ్యులకు సంక్రాతి కానుకలు అందజేత



గాజువాక : (విజయ భాను న్యూస్): ఫ్రెండ్స్ బి. సి వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో 15వ వార్సికోత్సవం సందర్భంగా కణితి నాయీబ్రాహ్మణ వీధి సామజిక భవనంలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి పేదలకు దుప్పట్లు, సంఘం సభ్యులకు సంక్రాతి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతు సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ, సభ్యుల సంక్షేమం, పేద ప్రజలకు సేవ కార్యక్రమాలు చేపడుత్తున్న సంఘం కార్యవార్గన్ని అభినందించారు. సంఘం రానున్న రోజుల్లో అభివృద్ధి చెండటానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ బి. సి. వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు వడ్లపూడి ఈస్వారావు, జీ వి రమణ, కోనేటి పారిపల్లి, ఉప్పలపు నరసింహ మూర్తి, కణితి అప్పలరాజు, కణితి ఈస్వారావు, నున్న అప్పలరాజు, వంద్రాసి సన్యాసిరావు, స్వయమవ రపు శ్రీనివాస్, ఐ. యన్. టి. యు. సి ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ , 87వ వార్డు వై. యస్. ఆర్. సి. పి ఇంచార్జ్ కోమటి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు వందనం

### - సోషల్ మీడియా ద్వారా సమస్య తెలుసుకొని పరిష్కారం
### - మున్సిపల్ చైర్ పర్సన్ జి.ఆదిలక్ష్మి కి పెరుగుతున్న ప్రజాదరణ





నర్సీపట్నం (విజయభాను న్యూస్) : సోషల్ మీడియా ద్వారా వచ్చిన ఫిర్యాదులను సైతం పర్సనల్ గా తీసుకొని వీధిలైట్లు 6 గంటల వ్యవధి లోపే మరమ్మతులు చేయించి మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి తన నిబద్ధత చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే మంగళవారం ఉదయం పెద్ద బొడ్డేపల్లి లోని 11వ వార్డులో మంధల వీధిలో లో వీధిలైట్లు పని చేయడం లేదంటూ యువకులు వాట్సాప్ గ్రూప్ లో విలేకరి కి మెసేజ్ పంపించారు. ఈ విషయాన్ని చైర్పర్సన్ తెలుసుకొని సాయంత్రంలోగా మరమ్మతులు చేయించారు. ఇదే విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న వార్డు ప్రజలు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ విధంగా స్పందించినందుకు మున్సిపల్ చైర్ పర్సన్ కు ప్రత్యేక ప్రజాదరణ పెరుగు తుందడనంలో.. అనడంలో అతిశయోక్తి లేదు. పదో వార్డు లోని శానిటేషన్ చేయించిన చీటీల రాము కు వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు

# ర్యాలీకి బయలుదేరిన టీడీపీ శ్రేణులు



పరవాడ (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు పెందుర్తి ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి మరియు రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పల నాయుడు పిలుపు మేరకు మంగళవారం పెందుర్తి నియోజకవర్గ పరిధి సబ్బవరం మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బండారు అధ్యక్షతన పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించేర్యాలీకి పరవాడ మండలములో గల టిడీపి శ్రేణులు బయలుదేరివెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి, టిడిపి జడ్పిటిసీ అభ్యర్థి అట్టాసన్యాశి అప్పారావు,టిడిపీ మండలపార్టీ ప్రెసిడెంట్ వియ్యపుచిన్నా, పెదముషిడివాడ ఎంపిటిసీ ఒమ్మి వెంకటరావు, మాజీసర్పంచ్ లు బొండా తాతారావు,మడకరాజులు నాయుడు,రాయవరపు దేముడు మాజీ ఎంపిటిసి సభ్యులు గొర్లి శ్రీనువాస్ ,ఇందల కొండలరావు తదితర్లు పాల్గొన్నారు.

### తాడిలోఎమ్ఎస్ఎమ్ఈ డైరక్టర్

# నదియా అభినందన సభ




పరవాడ (విజయభాను న్యూస్): రాష్ట్ర ఎమ్ ఎస్ ఎమ్ ఇ డైరక్టర్ శీలం నదియా అభినందన సభ తాడిగ్రామంలో అంగరంఘ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ హజరైన్నారు. అనంతరము అయన మాట్లడుతూ తాడిగ్రామానికి ఎమ్ ఎస్ ఎమ్ ఈ డైరక్టర్ పదవిరావడంహర్షంతగ్గవిషయమనీ తెలిపారు.పదవితగ్గ గుర్తింపు తీసుకురావాలానీ కోరారు. అనంతరము ఎమ్ ఎస్ ఎమ్ ఇ డైరక్టర్ శీలంనదియాకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శీలం నదియా మాట్లడుతూ...

ముఖ్య మంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డికి,ఎంపి విజయసాయిరెడ్డికీ, ఎమ్మెల్యే అదీప్ రాజ్ కు ,ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ కు,పరవాడ జడ్పిటిసి పియస్ రాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు. తాడి తరిలింపుకు కృషిచేయా లానీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ ను కోరారు. అలాగే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలానీ కోరారు. ఈ కార్య క్రమంలో వైసిపి రాష్ట్రసిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, పరవాడ జడ్పిటీసి పియస్ రాజు,కార్పోరేటర్ నీలిమబాస్కర్ , వైసిపీ జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్క రామునాయుడు, వైస్ ఎంపిపి బూసఅప్పలరాజు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల ముత్యాలు, గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లిగోపి,పెదముషిడీవాడ సర్పంచ్ పల్లా అప్పారావు,కన్నూరు ఎంపిటిసి గొల్లవెల్లి శ్రీనువాస్, పరవాడ వైసిపి మండలపార్టీ ప్రెసిడెంట్ బొద్దపు చిన్నారావు,సుందరపు శ్రీనువాస్ ,నందవరపు శ్రీనువాస్ ,అశాజ్యోతి, పితాని నీలికంతరావు, బంతికోరు గోవింద్ ,కనకరాజు, తథితర్లు పాల్గొన్నారు.



## ఉత్సాహభరిత వాతావరణంలో జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శన పోటీలు

గుడివాడ (విజయభాను న్యూస్): జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శన పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో జరుగుతున్నాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్ చెప్పారు. మంగళవారం మంత్రి కొడాలి నాని క్యాంపు కార్యాలయంలో దుక్కిపాటి శశిభూషణ్ మాట్లాడారు. గుడివాడ పట్టణం లింగవరం రోడ్ లోని కే. కన్వెన్షన్ లో ఐదు రోజులపాటు పోటీలు జరుగుతాయని తెలిపారు. తొలిరోజు రెండు పళ్ళ విభాగంలో మొత్తం 19 ఎడ్ల జతలు హొరాహొరీగా పోటీ పడ్డాయన్నారు. ఈనెల 12వ తేదీన నాలుగు పళ్ళ విభాగంలో పోటీలు జరుగుతాయని, ఈ పోటీలను ఉదయం 9 గంటలకు కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు ప్రారంభిస్తారని చెప్పారు. పోటీల్లో పాల్గొంటున్న ఎడ్ల జతలకు, వాటి యజమానులకు కూడా ఆహారం, వసతి సదుపాయాలను కల్పించామన్నారు. పశు పోషకులు, రైతులు, ప్రజలు గ్యాలరీల్లో కూర్చుని ఈ ప్రదర్శన పోటీలను ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారని తెలిపారు. అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శన పోటీలను విజయవంతం చేయాలని దుక్కిపాటి శశిభూషణ్ విజ్ఞప్తి చేశారు.



క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్

# జనరేషన్ యువ అనాధాశ్రమంలో గాలి జనార్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - చిన్నారుల చిరునవ్వుల మధ్య కేక్ కట్ చేసి గాలి కి శుభాకాంక్షలు





మురళీనగర్ (విజయభాను న్యూస్) : ప్రముఖ వ్యాపారవేత్త, కర్ణాటక భారతీయ జనతా పార్టీ మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలోని మర్రిపాలెం లక్ష్మీ నగర్ బిర్లా జంక్షన్ కూడలిలో ఉన్న జనరేషన్ యువ అనాధాశ్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి నంబాల రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనాధాశ్రమం లోని చిన్నారుల చిరునవ్వుల మధ్య ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి గాలి జనార్దన్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అనాధాశ్రమం లో ఉన్న పిల్లలకు భోజన వితరణ చేశారు. ఈ సందర్భంగా యువజన విభాగం నాయకుడు నంబాల రాజేష్ కుమార్ మాట్లాడుతూ వ్యాపారవేత్తగా రాజకీయ నాయకునిగా ఎంతోమంది పేద ప్రజలను ఆదుకొని వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న గాలి జనార్దన్ రెడ్డి జన్మదినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ పృధ్వి, విజయభాను తెలుగు దినపత్రిక బ్యూరో చీఫ్ సనపల చిన్నబాబు, చైతన్య మరియు అధిక సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఆటవిడుపు కోసం క్రీడలు అవసరం

-క్రికెట్ టోర్నమెంట్ కు సహాయం చేస్తున్నందుకు నాకు చాలా గర్వంగా ఉంది - జివిఎంసి కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, బెహరా విద్య సంస్థల అధినేత డాక్టర్ చైతన్య



గోపాలపట్నం (విజయభాను న్యూస్) : జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు జరగబోయే క్రికెట్ టోర్నమెంట్ కప్పులను జివిఎంసి కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు,బెహరా విద్య సంస్థల అధినేత డాక్టర్ చైతన్య, జెశాప్ రాష్ట్ర అధ్యక్షులు సోడిశెట్టి దుర్గారావు, జేశాప్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బెహరా భాస్కర్ రావు మాట్లాడుతూ, వార్తలు సేకరణలో నిరంతరం కష్టపడుతూ, నిజాలు వెలికితీసే క్రమములో వారిప్రాణాలు సైతం లెక్క చేయకుండా నిజాలు నిర్భయంగా రాసే జర్నలిస్టు సోదరుల ఆటవిడుపుకోసం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. వారిపడే ప్రతి నిమిషం శ్రమతో కూడుకుని ఉందని ఇటు ప్రభుత్వానికి అటు రాజకీయ నాయకులకు సమాజంలో జరిగే ప్రతీ ఒక్క చిన్న విషయాన్ని అక్షరూపంగా మలచి అందించేలనే తాపత్రయపడుతూ,విశ్రాంతి లేకుండా శ్రమిస్తున్నారు. వారికి ఈ టోర్నమెంట్ ద్వారా మానసిక ఉల్లాసాన్ని అందిస్తుందని దీని ద్వారా వారికి కొంత సమయం ఆనందాన్ని ఇస్తుందని అన్నారు.

బెహరా విద్యాసంస్థల అధినేత డాక్టర్ చైతన్య మాట్లాడుతూ, జర్నలిస్టు సోదరులు అహర్నిశలు కష్టపడుతూ,సమాజసేవ చేస్తూ వారి కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా కరోనా కష్టకాలంలో ముందుండి ప్రతి ఒక్క చిన్న విషయాన్ని ప్రజలకు అందించడంలో వారికి వారేసాటి అని అన్నారు. జర్నలిస్ట్ సోదరులకు క్రికెట్ టోర్నమెంట్ కు సహాయం చేస్తున్నందుకు నాకు చాలా గర్వంగా ఉందని అన్నారు. అలాగే వారికి ఏ కష్టం వచ్చినా నేను ముందు ఉన్నాను అంటూ హామీ ఇచ్చారు. జేశాప్ రాష్ట్ర అధ్యక్షులు సోడి శెట్టి దుర్గారావు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు జరుగుతుంటాయని, సంక్రాంతి సంబరాల సందర్భంగా జర్నలిస్టుల మండలస్థాయి క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని, జర్నలిస్టుల క్రికెట్ పోటీలకు సహాయసహకారాలు అందించిన బెహరా సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. జరగబోయే టోర్నమెంట్ వివరాలు రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు తెలుపుతూ, బుధవారం ఉదయం ఎనిమిదిగంటలకి మ్యాచ్ ప్రారంభం అవుతుందని, ఈపోటీలలో ఆరుజట్లు పాల్గొంటున్నాయని, ప్రతీమ్యాచ్ 10 ఓవర్లు వరకు జరుగుతుందని,ఎంపైర్ నిర్ణయమే తుది నిర్ణయం పరిగినలోకి తీసుకోనున్నట్లు తెలిపారు.

# 'చిరంజీవి ఇప్పుడు కూడా నాతో బాగానే ఉన్నారు' చంద్రబాబు

అమరావతి: సినిమా టికెట్ల వివాదంలోకి తెలుగుదేశం పార్టీని ఎందుకు లాగుతున్నారని ఆ పార్టీ అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సినీ పరిశ్రమ తెలుగుదేశం పార్టీకి సహకరించలేదన్నారు. తాను.. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఈ మధ్య కూడా తనకు వ్యతిరేకంగా సినిమాలు తీశారన్నారు. 2009లో చిరంజీవి పార్టీ పెట్టకుంటే అప్పుడే అధికారంలోకి వచ్చేవాళ్లమని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టకముందు, పార్టీ పెట్టిన తర్వాత కూడా తనతో బాగానే ఉన్నారని, ఇప్పుడు కూడా బాగానే ఉన్నారని తెలిపారు. రాజకీయంలో పోరాటం అనేది ఆటలో ఓ భాగమని చంద్రబాబు స్పష్టం చేశారు. సినిమా టికెట్ల గురించి మాట్లాడే ముఖ్యమంత్రి ..భవన నిర్మాణంపై ఎందుకు మాట్లాడరని చంద్రబాబు నిలదీశారు. నిన్న, మొన్న కూడా భారతీ సిమెంట్ ధరలు పెంచుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు జగన్‌రెడ్డి పీడిత బాధితులేనని దుయ్యబట్టారు. జగన్ సంస్థల్లో అక్రమ పెట్టుబడులు లేవని ఐటీశాఖ క్లియరెన్స్ ఇచ్చిందన్న వార్తలపై చంద్రబాబు స్పందించారు. ఐటీశాఖకు ట్యాక్స్ కడితే చాలు... అవినీతి లేనట్లే అంటే ఎలా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ శాఖలు ఇలా వ్యవహరిస్తే.. అక్రమార్కులకు రాజకీయం ఒక వ్యాపారం అవుతుందని దుయ్యబట్టారు. చట్టసవరణల ద్వారా రాజకీయ అవినీతికి అడ్డుకట్ట వేయాలని కోరారు. జగన్‌ది అవినీతి కాదు అనుకుంటే ఇక దేశంలో ఒక్క అవినీతి పరుడిని కూడా పట్టుకోలేరన్నారు.



# నాటి మాటతో... సాకారమైన కల...

## - వంతెన నిర్మాణానికి ఖర్చు రూ.48.60 కోట్లు -

### వంతెన నిర్మాణంతో పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి : ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్

### రహదారులు నిర్మాణం వలన నాగరికతకు నాంది : రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం

### -వంతెన నిర్మాణం వలన మానవ సంబంధాలు మెరుగు అవుతాయి : ఆర్ & బి శాఖ మంత్రి మాలగుండ్ల శంకర్ నారాయణ

***కొమ్మనాపల్లి నుంచి సరుబుజ్జిలిని కలుపుతూ వంశధార నదిపై రూ.49 కోట్లతో నిర్మించిన హైలెవెల్ బ్రిడ్జిని ప్రారంభించిన రాష్ట్ర రహదారులు, భవనాలు శాఖ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ. ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, విశిష్ట అతిథిగా తమ్మినేని సీతారాం హాజరు. పాల్గొన్న జాయింట్ కలెక్టర్ విజయ సునీత, పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతి, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, స్థానిక ఎంపీపీ వాన గోపి, జడ్పీటీసీ మెండ విజయశాంతి తదితరులు హాజరు..***



**జలుమూరు (శ్రీకాకుళం జిల్లా) :** అది 2003 సంవత్సరం. స్వర్గీయ వై.యస్. రాజశేఖర రెడ్డి పాదయాత్ర ప్రారంభం అయింది. ఆ పాదయాత్ర శ్రీకాకుళం జిల్లా చేరుకుంది. సరుబుజ్జిలి మండలం మీదుగా జలుమూరు మండలంకు పాదయాత్ర సాగుతోంది. సరుబుజ్జిలి మండల సరిహద్దు ముగింపు. జలుమూరు మండలానికి చేరుకోవాలి. అయితే వంశధార నది దాటాలి. అదృష్టవశాత్తు నదిలో నీరు లేకపోవడంతో నది గర్భంలో దిగి పాద యాత్ర చేసి కొమ్మనాపల్లి జంక్షన్ కు చేరుకున్నారు. ప్రజలకు హామీ ఇచ్చారు... అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపడతామని... అధికారం లోకి వచ్చారు. ముఖ్య మంత్రి అయ్యారు. ఇచ్చిన హామీ మేరకు కొమ్మనాపల్లి బ్రిడ్జిని మంజూరు చేశారు. అయితే వివిధ కారణాల వలన 2013లో రూ.45 కోట్లతో పనులను ప్రారంభించారు. అత్యంత ప్రధాన మైన కొమ్మనాపల్లి బ్రిడ్జి దీర్ఘకాలంగా పూర్తి కాకపోవడం తో ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అంచనా విలువ రూ.3.60 కోట్లకు పెరిగినప్పటికీ వెనుకంజ వేయకుండా పూర్తి చేసింది. దాదాపు 60 వేల మంది ప్రజలకు సౌకర్యవతంగా ఏర్పాటు చేసింది. ఈ బ్రిడ్జిని మంగళ వారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం సమక్షంలో రాష్ట్ర రహదారులు, భవనాలు శాఖ మంత్రి మాలగుండ్ల శంకర నారాయణ ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

వంతెన నిర్మాణంతో వంతెన పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలోని జలుమూరు మండలం కొమనాపల్లి గ్రామం, ఆమదాలవలస నియోజకవర్గంలోని సరుబుజ్జిలి మండలంలను కలుపుతూ వంశధార నదిపై హైలెవల్ వంతెనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి, శాసన సభాపతి, రహదారులు, భవనాల శాఖ మంత్రులు మంగళవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. 50 శాతం పదవులు మహిళలకు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలకు ఇళ్ల పట్టాలు 31 లక్షలు మందికి ఇచ్చినట్లు వివరించారు. కోవిడ్ బారిన పడకుండా వ్యాక్సినేషన్ చేయిస్తున్నట్లు చెప్పారు. వంతెన పూర్తి అవడం వలన ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. 6400 కోట్ల రూపాయలుతో రహదారులు నిర్మాణంనకు టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. రైతుకు వ్యవసాయం లాభసాటిగా ఉండాలనే ఉద్దేశంతో రైతులకు మేలు చేయు కార్యక్రమం చేయడం జరుగుతుందని చెప్పారు. వంతెన నిర్మాణంనకు ఖర్చు 48.60 కోట్ల రూపాయలు వెచ్చించడమైనదని పేర్కొన్నారు. 2022 జూన్ నాటికి రహదారులు మరమ్మతులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 14 మెడికల్ కళాశాలు ముఖ్యమంత్రి మంజూరు చేసినట్లు చెప్పారు. వంతెన పొడవు 591 మీటర్లు, అప్రోచ్ లు కొమనాపల్లి వైపు 270 మీటర్లు, సరుబుజ్జిలి వైపు 200 మీటర్లు పొడవుతో వంతెన నిర్మించడమైనదని చెప్పారు. ఈ వంతెన నిర్మాణం వలన జలుమూరు, సరుబుజ్జిలి మండలంలను కలుపుతూ సుమారు 30 గ్రామాలకు, రెండు మండలాల్లో 60 వేల మంది ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మెరుగు అవుతుందని తెలిపారు. ప్రధానంగా ఈ వంతెన శ్రీకాకుళం, ఆమదాలవలస, సరుబుజ్జిలి, పాలకొండ, హిరమండలం, కొత్తూరు, బూర్జ, ఎల్ఎన్ పేట మండలాల ప్రజలకు సరుబుజ్జిలి వైపు నుండి ఈ వంతెన దాటడం ద్వారా శ్రీముఖలింగం తీర్థయాత్రను సందర్శించేందుకు 30 కిలోమీటర్ల దూరం ఆదా అవుతుందన్నారు. రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ఆమదాలవలస నియోజకవర్గంలో ఉన్న వంతెనలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ వంతెన పూర్తి అయినందువల్ల కొన్ని మండల ప్రజలకు సుమారు 80 కిలో మీటర్ల దూరం తగ్గిందని చెప్పారు. సరుబుజ్జిలి మండలం శాస్త్రులపేట గ్రామంలో భూ విలువ పెరుగుతుందని వివరించారు. రైతులకు, ప్రజలకు రవాణా సౌకర్యం, రహదారులు నిర్మాణం వలన నాగరికతకు నాంది అని తెలిపారు. వంతెనలు గ్రామాలను కలుపుతూ, అభివృద్ధికి సూచక అన్నారు. అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు గూర్చి సమావేశంలో వివరించారు. పేదరికం విద్యకు అడ్డంకి కాదన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండూ రెండు కళ్లగా ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో నిర్మించాల్సిన వంతెనలు పూర్తి చేయాల్సి ఉందన్నారు.

రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ఎం. శంకరనారాయణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర రెడ్డి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆనాడు వంతెన మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఇతర ప్రాంతాలకు దూరం తగ్గుతుందని, ఈ ప్రాంతంలో పండించే పంటలు అమ్ముకునేందుకు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ కి సాదర స్వాగతం పలుకుతున్న నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్.

వీలుకలుగుతుందన్నారు. వంతెన నిర్మాణం వలన మానవ సంబంధాలు మెరుగు అవుతాయని చెప్పారు. ఈ ప్రాంతంలో ఉన్న వంతెనలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలో ఉన్న ప్రజల జీవన శైలి మార్చడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ఉన్న మండలాల కేంద్రాల నుండి నియోజకవర్గ కేంద్రాలకు రహదారులు, శిధిలా వస్థలో ఉన్న వంతెనలు నిర్మాణానికి మొదటి దశలో 3 వేల కోట్లు రెండో దశలో 2500 కోట్లు జిల్లాకు 130 కోట్లు తో రహదారులు మరమ్మతులకు కేటాయించినట్లు చెప్పారు. రైతులకు రైతు భరోసా కేంద్రాలు ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సూచనలు, సలహాలు, తదితరమైనవి ఇస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో వెల్ నెస్ కేంద్రాలు నిర్మాణం జరుగుతుందన్నారు. రైస్ కార్డు, తదితరమైనవి సచివాలయంలోనే తీసుకవచ్చని వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధిలో తాను భాగస్వామ్యం అవుతానన్నారు.

ఇన్ ఛార్జ్ జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం విజయ సునీత మాట్లాడుతూ వైద్య సదుపాయాలు, అత్యవసర పనులకు ఈ వంతెన ఎంతో ఉపయోగపడుతుందని, ఆయా గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. జడ్పీటీసీ సభ్యులు ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో పాతపట్నం శాసన సభ్యులు రెడ్డి శాంతి, ఆర్ అండ్ బి ఇన్ సి నాయిముల్ల, డిసిసిబి ఛైర్మన్ కరిమి రాజేశ్వరరావు, జలుమూరు, సరుబుజ్జిలి జడ్పీటీసీ ఎం. విజయ శాంతి, వివిద మండలాల జడ్పీటీసీలు, జలుమూరు, జరుబుజ్జిలి ఎంపిపిలు వి. గోపి, రమాదేవి, కొమనాపల్లి సర్పంచ్ కణుసు సీతారాం, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, తదితరులు పాల్గొన్నారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు స్వర్గీయ డా. వై. యస్. రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# అస్తవ్యస్త పాలనతో సామాన్య ప్రజలు బెంబేలు

## భీమిలి టీడీపీ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుసత్వ పాలనకు రాష్ట్ర ప్రజల పరిస్థితి దిక్కుతోచని స్థితిలో ఉందని టిడిపి పార్టీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు అన్నారు.టి డి పి అధినాయకులు, జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో టి డ పి కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి అనంతరం తహసీల్దార్ ఈశ్వర్ రావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత సామాన్య ప్రజల బ్రతుకులు అగమ్యగోచరంగా తయారయ్యాయని అన్నారు. ఉపాధి అవకాశాలు లేక విలవిలాడుతుంటే, మరోపక్క అన్నింటిపై ధరలను పెంచి పేదప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారని అన్నారు. నిత్యావసర వస్తువుల దగ్గర నుండి ప్రజలకు ఉపాధి అవకాశాలు లభించే అన్నింటిపై ధరలను అదుపులో చేయలేకపోయారని అన్నారు. గ్యాస్ ధరలు, పెట్రోల్ - డీజిల్ ధరలు సెంచరీలు దాటితే, కరెంటు బిల్లులు, కుళాయి పన్నులు, ఇంటి పన్నులతో ప్రజలను బెంబేలెత్తిస్తున్న ఏకైక ప్రభుత్వం ఈ దేశంలో ఏదైనా ఉందంటే అది ఒక్క వై సి పి ప్రభుత్వమేనని ఘాటుగా విమర్శించారు. ప్రజల అవసరాలను గుర్తించలేని చేతకాని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని కోరాడ రాజబాబు డిమాండ్ చేశారు. టి డి పి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన దగ్గరనుండి నేటి 3 సంవత్సరాల పాలనవరకు అన్నీ అబద్ధాలేనని అన్నారు. ధరలను కంట్రోల్ చేయలేక యావత్ రాష్ట్ర ప్రజలందరినీ మోసం చేయడం ఒకటైతే, ప్రతీ నూతన సంవత్సరానికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పటికి ఎన్ని జాబ్ క్యాలెండర్లు విడుదల చేశారో చెప్పాలని నిలదీశారు. నూతన సంవత్సరాలు వస్తున్నాయే గాని జాబ్ క్యాలెండర్ లేదని అన్నారు. టిడ్కో ఇళ్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూపాయికే ఇస్తానని చెప్పిన జగన్ రెడ్డి, రూపాయికి ఇవ్వడం దేవుడెరుగు ఎప్పుడో కట్టిన ఇళ్లకు ఓటీఎస్ పేరుతో పేదల నుండి వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు. ఇది మోసం కాదా అని నిలదీశారు.

ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, నాయకులు, గోడి అరుణ, బోయి రమాదేవి, కురిమిన లీలావతి, మాజీ జెడ్పిటిసి కశిరెడ్డి దామోదరం, 1వ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, గోపి, గరికిన కింగ్. (ఎల్లయ్య ), కారి అప్పారావు, 4వ వార్డు ఇంచార్జ్ పాసి నర్సింగరావు, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, కనకల అప్పలనాయుడు, అధికార ప్రతినిధి కాసరపు ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, గండిబోయిన పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖను క్రీడా రాజధాని చేయడమే సీఎం జగన్ లక్ష్యం

- ఘనంగా ప్రారంభమైన జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు
- పిల్లలకు క్రీడల్లో ఆసక్తి రేకెత్తించే బాధ్యత తల్లిదండ్రులదే : మేయర్
- క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలన్నీ యూనివర్సిటీలో ఉన్నాయి : వీసీ ప్రసాదరెడ్డి



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : 39వ జూనియర్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు విశాఖపట్నంలో ఘనంగా ప్రారభమయ్యాయి. ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో పోటీలను రాష్ట్ర రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడా శాఖ మంత్రి ఏం. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈనెల 11 నుంచి 15 వరకు ఈ పోటీలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశాఖలో సాఫ్ట్ బాల్ జాతీయస్థాయి పోటీలు జరగడం గర్వించే విషయమని అన్నారు. విశాఖను క్రీడా రాజధానిగా చేయాలనేది సీఎం జగన్ ఆలోచన అని అన్నారు. మట్టిలో మాణిక్యాలాంటి క్రీడాకారులను వెలుగులోకి తీసుకు రావడం ప్రభుత్వ ఉద్దేశమని ఇందుకు రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కొత్త పాలసీని తీసుకొస్తు న్నారని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ నిర్వహిస్తు న్నామని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని అన్నారు. క్రీడలు శారీరకంగానే కాకుండా మానసిక బలాన్ని కూడా ఇస్తాయని అన్నారు. సాఫ్ట్ బాల్ కు ప్రభుత్వం నుంచి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. మేయర్ హరి వెంకట కుమారి మాట్లా డుతూ పిల్లలకు క్రీడల్లో ఆసక్తి రేకెత్తించే బాధ్యత తల్లిదండ్రులదే అని అన్నారు. నగరంలో పెద్ద ఎత్తున ఈ పోటీలు జరగడం విసఖవాసులకు గర్వకారణమని అన్నారు. ఏయూ వీసీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలన్నీ యూనివర్సిటీలో ఉన్నాయని అన్నారు. సాఫ్ట్ బాల్ పోటీలకు వచ్చిన క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు.

సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్ పర్సన్, జీవీఎంసీ చీఫ్ విప్, కార్పొరేటర్ ఏం. ప్రియాంక మాట్లాడుతూ 5 రోజులపాటు జరగనున్న ఈ పోటీలకు 18 రాష్ట్రాల నుంచి వందల సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. జాతీయస్థాయి పోటీలు జరగడం ద్వారా విశాఖ నగర ఖ్యాతి పెరుగుతుందని అన్నారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలన్నీ విశాఖలో ఉన్నాయని అన్నారు. సీఎం జగన్ ప్రోత్సాహంతోనే ఈ సాఫ్ట్ బాల్ పోటీలు నగరంలో నిర్వహిస్తున్నామని.. ఈసందర్భంగా సీఎం కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. కోవిడ్ నిబంధనలను అనుసరించి పోటీలు నిర్వహిస్తామని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్, ఏయూ వీసీ ప్రసాద్ రెడ్డి, నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు, వీకే పిసిపిఐఆర్ (యుడిఎ) చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు,పార్టీ సమన్వయకర్త అక్కరమాని వెంకట్రావు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, చైర్ పర్సన్లు వాల్తేరు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు.



# 23న జరిగే పల్స్ పోలియో విజయవంతం చేయాలి

## జాయింట్ కలెక్టరు పి.అరుణ్ బాబు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఈ నెల 23వ తేదీన నిర్వహ్వించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టరు పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలియోను నిర్మూలించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని చేపడుతున్నారని, జాతీయ ఇమ్యునైజేషన్ డే దేశవ్యాప్తంగా జనవరి 23 న జరుగుతుందన్నారు.

5 సం.లలోపు వయసున్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. అర్హులైన వారందరికీ వ్యాక్సినేషన్ చేయాలన్నారు. ప్రజలందరికీ వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా పల్స పోలియో పట్ల అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో మొత్తం 4 లక్షల 86 వేల 173 మంద వున్నారని, 3786 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 15,144 మంది కార్యకర్తలు, 379 మంది సూపర్ వైజర్లను నియమించామన్నారు. మొత్తం 6లక్షల 60 వేల వ్యాక్సిన్లు సిద్ధం చేశామన్నారు.168 మొబైల్ టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటింటికి వెళ్లే సమయంలో ఒక్క ఇంటిని కూడా కోల్పోకుండా చూసుకోవాలన్నారు. కనీసం ఐదు రోజుల ముందు సినిమా థియేటర్లలో స్లైడ్ల ప్రదర్శన చేయాలన్నారు.

రైల్వే స్టేషన్లు బస్ స్టేషన్లలో ప్రచారం చేయాలన్నారు. ప్రయాణంలో వున్నవారి కోసం బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్ విమానాశ్రయంలో ట్రాన్సిట్ బూత్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయ లక్ష్మి, ఎ.ఎం.సి. ప్రిన్సిపాల్ సాంబశివరావు, జెడ్.పి. సి.ఈ.ఓ. వి.నాగార్జునసాగర్, యునిసెఫ్ కన్సల్టెంట్ రాజీవ్ సాగి అడిషనల్ డి.ఎం.అండ్.హెచ్.వో. స్త్రీ శిశు సంక్షేమ శాఖ పి.డి. ఎన్. సీతామహాలక్ష్మి, డి.పి.వో డాక్టర్ వసుంధర, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ లక్ష్మణరావు, ఎపి ట్రాన్స్ కో, రవాణా, ఇందిరా క్రాంతి పథకం, జివియంసి, ఆర్.టి.సి. శాఖల అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ మూడవ దశపై ప్రజలకు అవగాహన కల్పించండి

## - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : కోవిడ్ మూడవ దశను సమర్ధవంతంగా ఎదుర్కొ నేందుకు పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ అదనపు కమిషనర్ వై శ్రీనివాసరావును ఆదేశించారు. గురువారం కమిషనర్ ఆదేశాల ప్రకారం అదనపు కమిషనర్ ఆధ్వర్యంలో ఆర్కె బీచ్ లో కోవిడ్ మూడవ దశలో భాగంగా "నో మాస్క్ - నో ఎంట్రీ" పైన, "స్వచ్ఛ సర్వేక్షన్-2022" పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్కే బీచ్ నకు వచ్చే సందర్శకులకు మాస్కు తప్పనిసరిగా ధరించాలని, శానిటైజర్ ఉపయోగించాలని, భౌతిక దూరం పాటించాలని పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. బీచ్ సందర్శనార్ధం వచ్చే సందర్శకులు కోవిడ్ నిబంధనలతో పాటు, స్వచ్ఛ సర్వేక్షణ నిబంధనలు పాటించి, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త డబ్బాలో వేసి, స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రజలు అందరూ భాగస్వాములు అవ్వాలని తెలియజేస్తూ, జివిఎంసి నకు సహకరించాలని అవగాహన కల్పించారు.

# వచ్చే ఏడాదికల్లా వనిత మండలం వంతెన పూర్తి

## - నిధులకు సమస్యలేదు - ఆర్అండ్ బి శాఖ మంత్రి ఎం.శంకరనారాయణ

శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : : వచ్చే ఏడాది కల్లా వంశధార నదిపై పోలాకి మండలం వనిత మండలం గ్రామం నుంచి గార మండలం శాలిహుండాం వరకూ వంతెన నిర్మాణం పూర్తి కావాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి మాలగుండ్ల శంకరణ నారాయణ ఆ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నయీముల్లా ఇతర ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం జలుమూరు మండలం కొమనాపల్లి వద్ద వంతెన ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యలతో కలిసి వనిత మండలం వద్ద వంతెన పనులను పరిశీలించారు. ఈ వంతెన నిర్మాణానికి రూ75కోట్లు మంజూరు కాగా రూ. 35కోట్లతో 50శాతం పనులు జరిగాయి. ఫౌండేషన్, పిల్లర్లు, ఇతర నిర్మాణాలు జరిగాయి.



ఇంకా సూపర్ స్ట్రక్చర్ పని పూర్తి కావాల్సి ఉంది. వీటన్నింటినీ పరిశీలించిన ఆయన వచ్చే ఏడాదికి దీనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఆయనను ఉద్దేశించి డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఈ వంతెనకు కూడా మీ చేతుల మీదుగానే ప్రారంభోత్సవం జరగాలని అన్నారు. ఈ పర్యటనలతో మంత్రులతో ఇంజినీరింగ్ చీఫ్ నయీముల్లా, ఆర్ అండ్ బి ఎస్ ఈ కాంతిమతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**మంత్రి శంకరనారాయణకు ఘనస్వాగతం:**

వంతెన ప్రారంభోత్సవానికి మంగళవారం సరసన్నపేట నియోజకవర్గానికి వచ్చిన ఆర్ అండ్ బి మంత్రి ఎం శంకరనారాయణకు పోలాకి మండలం మబుగాలలో ఘనస్వాగతం లభించింది. డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, పోలాకి జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య, ఇతర ముఖ్యనాయకులు ఆయనకు పుష్పగుచ్చాలతో సాదర స్వాగతం పలికారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్





టీటీడీ (విజయభాను న్యూస్) : తిరుమల తిరుపతి దేవస్థానంలో నిత్యం తలుపులు తెరిచి శ్రీవారి తొలి దర్శనం చేసుకొనే (సన్నిదియాదవ్) రమేష్ యాదవ్, కిషోర్ యాదవ్ మంగళవారం ఎమ్మెల్సీ ,వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ ని, కనిగిరి ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ ని తెల్లవారు జామున శ్రీవారి దర్శన సమయం లో మర్యాద పూర్వకంగా కలిశారు. నిత్యం సన్నిధి యాదవులకు తొలి దర్శన అవకాశం కలగడం జన్మ జన్మల పుణ్యం అని అన్నారు. సన్నది యాదవ్ రమేష్, కిశోర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి సన్నిధి యాదవ్ కు వంశపారంపర్యం హక్కు కల్పించడంతో యాదవుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఎమ్మెల్సీ వంశి యాదవ్ కు,ఎమ్మెల్యే మధుసూధన్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. వంశీ మాట్లాడుతూ మాట తప్పని జననేత మన జగన్ అన్న అన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు అభిమానులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com